జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



రంగారెడ్డి | శుక్రవారం 14 ఆగస్టు 2026 | సంపుటి : 17 | సంచిక :23 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com






# స్టీల్ బ్రిడ్జిపై రాజకీయం

## సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి తాము సూచించిన పేరు పెట్టాలని వివిధ పార్టీల డిమాండ్

ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టులో భాగంగా చంచల్‌గూడ జైలు కూడలి నుంచి సంతోష్‌నగర్ వరకు రూ.620 కోట్ల వ్యయంతో 3.32 కిలోమీటర్ల పొడవున నిర్మించిన ఫ్లై ఓవర్ ప్రారంభానికి సిద్ధమైంది. ఐతే ఇప్పుడు ఈ స్టీల్ బ్రిడ్జికి సంబంధించి నామకరణం చుట్టూ రాజకీయం వేడెకుతోంది. బ్రిడ్జికి తమ ప్రియమైన నాయకులు లేదా దిగ్గజాల పేర్లు పెట్టాలంటూ వివిధ రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాల నుంచి డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానంగా రెండు పేర్లు వినిపిస్తున్నాయి. దివంగత కాంగ్రెస్ నేత పి.సుధీర్ కుమార్ పేరు పెట్టాలని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. 1989 నుంచి 1994 మధ్య కాలంలో మలక్ పేట్ శాసనసభ్యుడిగా సుధీర్ కుమార్ అందించిన సేవలను, ఆ ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ నేతలు గుర్తుచేస్తున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి నుంచి పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడి వరకు వివిధ హోదాల్లో పార్టీకి, ప్రజలకు ఆయన చేసిన విశేష సేవలకు గుర్తుగా ఈ బ్రిడ్జికి ఆయన పేరు పెట్టడమే సరైన నివాళి అని కాంగ్రెస్ నేతలు ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలోనే ఈ బ్రిడ్జికి స్వతంత్ర సమరయోధురాలు సంగం లక్ష్మీ బాయి పేరు పెట్టాలని కోరుతూ గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు లేఖ రాశారు. ఎమ్మెల్యే, మూడు సార్లు ఎంపీగా సేవలందించి సమైక్య రాష్ట్రంలో లోక్‌సభకు ఎన్నికైన తొలి మహిళా ఎంపీగా లక్ష్మీబాయి చరిత్ర సృష్టించారని వీహెచ్ పేర్కొన్నారు.

**అబ్దుల్ కలాం పేరును ప్రతిపాదించిన ఎంఐఎం..**

మరోవైపు సైదాబాద్ స్టీల్ వంతెనకు దివంగత భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టాలని ఎంఐఎం పార్టీ ప్రతిపాదించింది. ఈ మేరకు మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల..ఇప్పటికే జీహెచ్ఎంసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. విజ్ఞానశాస్త్రం, విద్య, దేశాభివృద్ధి రంగాల్లో కలాం చేసిన అసమాన సేవలకు గౌరవంగా ఈ స్టీల్ బ్రిడ్జికి ఆయన పేరును ఖరారు చేయాలని ఎంఐఎం డిమాండ్ చేస్తోంది.

# ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ.. విద్యార్థులకు మెరుగైన వసతులు




ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య.. విద్యార్థులకు బూట్లు,గుర్తింపు చిహ్నాల పంపిణీ

విద్యార్థులకు బూట్లు, గుర్తింపు చిహ్నాలు

ప్రభుత్వ బడుల్లో మెరుగైన వసతులు

నాణ్యమైన విద్య.. మెరుగైన వసతులు

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి ఎం.చంద్రశేఖర్

# కూకట్ పల్లి లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




గల్లి నుంచి ఢిల్లీకి పంపించిన ఘనత కూకట్ పల్లి దే

కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూడాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచన

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు , స్థానిక ఎమ్మెల్యే, అధికారులు

# విధులకు మించి మానవత్వం.. శభాష్ పోలీస్



బావిలోకి స్వయంగా దిగి మృతదేహాన్ని బయటకు మొయినాబాద్ తీసిన ఎస్ఐ వెంకన్న

ప్రాణాలతో ఉన్నవారికే కాదు.. మృతులకు సైతం గౌరవం ఇవ్వడమే అసలైన పోలీసింగ్



'ప్రజా జ్యోతి' ఎఫెక్ట్

# కదిలిన అధికారులు..

గంగన్నగూడెం వంతెనకు మరమ్మతులు షురూ!

హుటాహుటిన వంతెనను పరిశీలించిన ఏఈ మేహర్ తేజ, కాంట్రాక్టర్

వంతెన పటిష్టంగానే ఉందని, మట్టి కుంగడం వల్లే పగుళ్లు వచ్చాయని వెల్లడి

లోపాలన్నింటినీ ఒకేసారి సరిదిద్దుతామని ఏఈ హామీ

సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజా జ్యోతి కథనంపై స్థానికుల హర్షం

# చేవెళ్ల నుంచే సీపీఐ 'ప్రజా చైతన్య యాత్ర'

**బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం**

**17 నుంచి 21 వరకు రంగారెడ్డి జిల్లాలో యాత్ర**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే. రామస్వామి**





**చేవెళ్ల, ఆగస్టు 13(ప్రజా జ్యోతి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 17 నుంచి 21 వరకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కే. రామస్వామి తెలిపారు. గురువారం చేవెళ్లలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ.. నిత్యావసర ధరలు తగ్గించాలి.. యువతకు ఉద్యోగాలు కల్పించాలి.. విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి తేవాలి అని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. కార్మికుల హక్కులను కాపాడాలని అన్నారు.

**ప్రాజెక్టును పూర్తి చేయాలి**

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని రామస్వామి డిమాండ్ చేశారు. భూదాన్ భూములను కాపాడాలని, ఆక్రమణలకు గురవుతున్న చెరువులు, కుంటలను పరిరక్షించాలని కోరారు. గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

**17న చేవెళ్లలో ప్రారంభం**

ప్రజా చైతన్య యాత్ర ఈ నెల 17న చేవెళ్ల మండల కేంద్రం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు యాత్రను ప్రారంభించనున్నట్లు చెప్పారు. అనంతరం జరిగే సభకు కార్మికులు, కర్షకులు, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజా చైతన్య యాత్ర గోడపత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల, ఎండీ మక్బూల్, ఎం. సుధాకర్‌గౌడ్, జై అంజయ్య, నాలుగు మండలాల పార్టీ కార్యదర్శులు ఎం. సత్తిరెడ్డి, పాలమాకుల శ్రీశైలం, కే. శ్రీనివాస్, సుధీర్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజా జ్యోతి' ఎఫెక్ట్: కదిలిన అధికారులు..

**గంగన్నగూడెం వంతెనకు మరమ్మతులు షురూ!**

**హుటాహుటిన వంతెనను పరిశీలించిన ఏఈ మేహర్ తేజ, కాంట్రాక్టర్**

**వంతెన పటిష్టంగానే ఉందని, మట్టి కుంగడం వల్లే పగుళ్లు వచ్చాయని వెల్లడి**

**లోపాలన్నింటినీ ఒకేసారి సరిదిద్దుతామని ఏఈ హామీ**

**సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజా జ్యోతి కథనంపై స్థానికుల హర్షం**





**రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ప్రతినిధి ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి ):** కొందుర్గు మండలం గంగన్న గూడెం వద్ద కోట్లాది రూపాయలతో నిర్మించిన వంతెన నాసిరకం పనులపై దినపత్రికలో వచ్చిన కథనం అధికారుల్లో కదలిక తెచ్చింది. ప్రారంభించిన రెండు నెలలకే వంతెన రోడ్డు పగుళ్లు బారి, కుంగిపోయిన దుస్థితి పై 'ప్రజా జ్యోతి' ప్రచురించిన వార్తా కథనానికి అధికార యంత్రాంగం తక్షణమే స్పందించింది. వంతెన వద్ద నెలకొన్న ప్రమాదకర పరిస్థితులను, గ్రామస్తుల ఆవేదనను వెలుగులోకి తెచ్చిన అనంతరం సంబంధిత అధికారులు వంతెనను పరిశీలించారు.

**క్షేత్రస్థాయిలో పరిశీలన.. మొదలైన మరమ్మతులు**

వార్త ప్రచురితమైన వెంటనే సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ మేహర్ తేజ, కాంట్రాక్టర్ తో కలిసి హుటాహుటిన గంగన్నగూడెం వంతెన వద్దకు చేరుకున్నారు. దెబ్బతిన్న అప్రోచ్ రోడ్డును, నెర్రెలు చాచిన సిమెంట్ రోడ్డును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించారు. అనంతరం ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే అక్కడ మరమ్మతు పనులను ప్రారంభించారు.

**వంతెనకు ఎలాంటి ముప్పు లేదు: ఏఈ మేహర్ తేజ**

పరిశీలన అనంతరం ఏఈ మేహర్ తేజ మాట్లాడుతూ.. వంతెన నిర్మాణంలో ఎలాంటి లోపం లేదని, ప్రధాన వంతెన చాలా పటిష్టంగా ఉందని స్పష్టం చేశారు. వంతెనకు ఎలాంటి ప్రమాదం లేదని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. వంతెనకు ఇరువైపులా అప్రోచ్ మార్గంలో వేసిన సిమెంట్ రోడ్డు కింద వేసిన మట్టి, వర్షపు నీటికి కొంతమేర కుంగిపోవడం వల్లే పైనున్న రోడ్డుకు ఆ పగుళ్లు వచ్చాయని ఆయన వివరించారు. ప్రస్తుతం కుంగిపోయిన భాగంలో తలెత్తిన సమస్యను వెంటనే పరిష్కరిస్తున్నామని ఏఈ తెలిపారు. అంతేకాకుండా, వంతెన పరిసరాల్లో మరెక్కడైనా ఇలాంటి లోపాలు, ఇతర సమస్యలు ఉన్నాయా అనే కోణంలో కూడా పూర్తి స్థాయిలో తనిఖీ చేస్తున్నామన్నారు. ఇంకేమైనా సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే వాటన్నింటినీ ఒకేసారి పరిష్కరించి, నాణ్యమైన మరమ్మతులు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏది ఏమైనా 'ప్రజా జ్యోతి' ప్రచురించిన కథనంతో అధికారులు సకాలంలో మేల్కొని, ప్రాణాపాయం జరగక ముందే మరమ్మతులు చేపట్టడం పట్ల గంగన్న గూడెం గ్రామస్తులు, పవన్ కళ్యాణ్ తదితర స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల పక్షాన నిలబడి సమస్యను పరిష్కరించే దిశగా అధికారులను కదిలించిన పత్రికా మాధ్యమానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా చైతన్య యాత్రకు అనుమతించాలని సీపీకి సీపీఐ నేతల వినతి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు13 (ప్రజాజ్యోతి)** ఆగస్టు 17 నుంచి 21వ తేదీ వరకు సీపీఐ రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న ప్రజా చైతన్య యాత్రకు పోలీసుల అనుమతి మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ నాయకులు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి నేతృత్వంలో నాయకులు సీపీ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు.ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు,ఆయా సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ప్రజా చైతన్య యాత్రను నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.ఆగస్టు 17 నుంచి 21 వరకు రంగారెడ్డి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో యాత్ర కొనసాగుతుందని, కార్యక్రమానికి సంబంధించి పోలీసు శాఖకు అవసరమైన పూర్తి వివరాలను అందజేస్తామని వారు పేర్కొన్నారు.యాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుతంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని,పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ప్రజా సమస్యలు,కార్మికులు, రైతులు, పేదలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజా చైతన్య యాత్ర ద్వారా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు సీపీఐ నాయకులు వివరించారు.యాత్రకు అనుమతి ఇచ్చి సహకరించాలని వారు సీపీ సజ్జనార్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యవర్గ సభ్యులు పేరాల గోపి, మండల కౌన్సిల్ సభ్యులు దూపం నిరంజన్‌తో పాటు పలువురు సీపీఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి తగ్గించాలి.. ఆరుతడి పంటలు పెంచాలి

**కొకొంట్లలో వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమం**

**ఎల్‌నినో ప్రభావం.. ఆరుతడి పంటల సాగు పురుగుమందుల వినియోగంపై సూచనలు**





**చేవెళ్ల, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్‌లో నీటి లభ్యతపై ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు వరి సాగును తగ్గించి ఆరుతడి పంటల వైపు మళ్లాలని వ్యవసాయాధికారులు సూచించారు. పంట మార్పిడి.. ప్రకృతి వ్యవసాయం.. సేంద్రియ సాగు విధానాలతో తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. చేవెళ్ల మండలం కొకొంట్లలో సర్పంచ్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో వ్యవసాయాధికారులు పలు కీలక సూచనలు చేశారు. ఫార్మర్ ట్రైనింగ్ సెంటర్ పద్మ ఏడీఏ మాట్లాడుతూ.. సేంద్రియ వ్యవసాయం, కూరగాయల సాగు, సమగ్ర శస్య రక్షణ (ఐపీఎం) ప్రాధాన్యాన్ని వివరించారు. పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో.. విచికారి చేసేటప్పుడు.. వినియోగం అనంతరం తప్పనిసరిగా భద్రతా చర్యలు పాటించాలని సూచించారు. సమగ్ర శస్యరక్షణ పద్ధతులతో పంటలను కాపాడటంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. ఫార్మర్ ట్రైనింగ్ సెంటర్ ఏఓ వాణి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం, ఆరుతడి పంటల సాగు, వరి సాగు తగ్గింపు, పంటల ఎంపికపై రైతులకు అవగాహన కల్పించారు. కిసాన్ సారథి మొబైల్ యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి.. వ్యవసాయ సమాచారాన్ని ఎలా పొందాలి అనే అంశాలపై రైతులకు ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్ మాట్లాడుతూ.. పంట మార్పిడి, ఆరుతడి పంటలు, ప్రకృతి వ్యవసాయం, నానో యూరియా, నానో డీఏపీ తదితర ఆధునిక వ్యవసాయ సాంకేతిక అంశాలపై రైతులకు మార్గదర్శనం చేశారు. యూరియా రైతు వేదికలో సబ్సిడీపై కందుల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఏఈఓలు గాయత్రి, మౌనిక, పంచాయతీ కార్యదర్శి, జీపీఓ, రైతులు పాల్గొన్నారు. విత్తన శుద్ధి.. సురక్షిత పురుగుమందుల వినియోగం.. సమగ్ర శస్యరక్షణ వంటి అంశాలపై రైతులకు విలువైన అవగాహన కల్పించారు.

# ఘనంగా మినర్వా స్వీట్స్ 5వ బ్రాంచ్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్మెట్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** మన్నత్ ప్లాజాలో మినర్వా స్వీట్స్ 5వ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. స్వీట్స్, నమ్కీన్, చాట్, డ్రై ఫ్రూట్స్, జ్యూస్, గిఫ్టింగ్ తదితర ఉత్పత్తులను అందించే మినర్వా స్వీట్స్ నూతన శాఖను ప్రారంభించడంతో స్థానికంగా సందడి నెలకొంది.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన బ్రాంచ్ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన స్వీట్స్, స్నాక్స్‌తో పాటు వివిధ రకాల ఆహార పదార్థాలు అందుబాటులోకి రానున్నాయి.మినర్వా స్వీట్స్ సంస్థ ఇప్పటికే పలు ప్రాంతాల్లో తమ సేవలను అందిస్తుండగా, ఐదో శాఖను సైదాబాద్‌లో ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆరిఫ్ హిరానీ మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యత, రుచికి ప్రాధాన్యతనిస్తూ సేవలు అందిస్తామని తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు,సిబ్బంది, స్థానికులు, ఆహ్వానితులు పాల్గొన్నారు.

# ఐహెచ్ఆర్‌సీఐ తెలంగాణ రాష్ట్ర సీనియర్ కోఆర్డినేటర్‌గా ప్రణయ్ కుమార్ గౌడ్



**నందిగామ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆఫ్ ఇండియా ( ) తెలంగాణ రాష్ట్ర సీనియర్ కోఆర్డినేటర్‌గా నందిగామకు చెందిన దేవల్లి ప్రణయ్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ కార్యవర్గం 2026 ఆగస్టు 11న అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ & సోషల్ అఫైర్స్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర సీనియర్ కోఆర్డినేటర్‌గా ఆయనను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నియామకం 2026 ఆగస్టు 10 నుంచి అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ, ప్రజల హక్కులపై అవగాహన కల్పించడం, సంస్థ కార్యక్రమాలను రాష్ట్ర స్థాయిలో సమన్వయం చేయడం వంటి బాధ్యతలను ప్రణయ్ కుమార్ గౌడ్ నిర్వహించనున్నారు. ఆయన అంకితభావం, నిబద్ధత, సేవా దృక్పథాన్ని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొంది. తెలంగాణ రాష్ట్రంలో సంస్థ జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలను సమర్థవంతంగా సమన్వయం చేస్తూ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని సంస్థ ఆకాంక్షించింది. ప్రణయ్ కుమార్ గౌడ్ నియామకంపై నందిగామ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి ఇన్‌స్పెక్టర్ వీరబాబు





**నందిగామ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** నందిగామ మండల పరిధిలోని మేక కూడా గ్రామ శివారులో ఉన్న నాట్కో పరిశ్రమ కార్మికులకు సైబర్ నేరాలపై నందిగామ ఇన్‌స్పెక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు సైబర్ మోసానికి గురి అయిన వెంటనే 19 30 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని సూచించారు ఈ కార్యక్రమంల్లో పరిశ్రమ నిర్వాహకులు ఏ ఎస్ ఐ శ్రీనివాస్ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



**తలకొండపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామదాసు,పడకల్ గ్రామ సర్పంచ్ దోకురి సునీత ప్రభాకర్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు స్వాతిలు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు టై,బెల్టు,షూ అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దోకురి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.యూనిఫాం వల్ల పేద ధనిక తేడా లేకుండా అందరూ సమానంగా కనిపిస్తారని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి,గ్రామానికి పేరు తేవాలని కోరారు.తల్లిదండ్రులు తమ పిల్లల చదువు విషయంలో నిర్లక్ష్యం వహించకుండా,ప్రతి రోజు పాఠశాలకు పంపించి ఉత్తమ భవిష్యత్తును అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఏపీఎం బి.రామస్వామి,పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి ప్రసాద్,సీతా,హరి లాల్,రమేష్, భార్గవి,రాధా,శోభ రాణి,శ్రీనివాస్, వి.ఏ.ఐ జ్యోత్స్న,సీసీ సుజాత,గ్రామ పెద్దలు తదితరులున్నారు.

# రూ.30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్: రంగారెడ్డి నగర్ డివిజన్ లోని రంగారెడ్డి నగర్ లో రూ.30 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కాలనీల్లో రోడ్ల సమస్యను పరిష్కరించేందుకు రూ.30 లక్షల నిధులు మంజూరు చేసి విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజల ప్రాథమిక అవసరాలను పట్టించుకోకుండా, అనేక ప్రాంతాల్లో కనీస మౌలిక వసతుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని కూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యతను గత పాలకులు విస్మరించారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేస్తూ పనులను చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గంలోని కాలనీలు, బస్తీలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని, రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కూన శ్రీశైలం గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతే శ్రీనివాస్ యాదవ్, జి రమేష్, బాలరాజు, రమేష్ మంజూల్కర్, కాజా బాయ్, తిమ్మయ్య, పురుషోత్తం, మాధవి, నయీమ్, ఆనంద్ గౌడ్, షకీర్, మల్లం శ్రీను, నారాయణ, రాకేష్, జ్ఞానేశ్వర్ రెడ్డి, తోకలా శ్రీనివాస్, శ్యామల, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**గౌతమ్ నగర్‌లో 8 గృహాలకు నేరుగా మంచినీటి సరఫరా**

**సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** : కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో స్థానికుల మంచినీటి సమస్యకు పరిష్కారం లభించింది. గతంలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థకు సంబంధించిన సమస్యను స్థానిక గృహ యజమానులు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయించి మురుగునీటి పారుదల పనులను పూర్తి చేయించారు. మురుగునీటి పనులు జరుగుతున్న సమయంలో అదే వీధిలోని సుమారు 8 గృహాలకు నేరుగా మంచినీటి పైప్‌లైన్ సౌకర్యం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తమ ఇళ్లకు నేరుగా మంచినీటి సరఫరా కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పండాల సతీష్ గౌడ్ వెంటనే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో జలమండలి అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. వారి చొరవతో తాజాగా నాలుగు నూతన మంచినీటి పైపులు ఏర్పాటు చేయడంతో ఆ వీధిలోని ఎనిమిది గృహాలకు నేరుగా మంచినీటి సరఫరా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా గురువారం పండాల సతీష్ గౌడ్ స్థానిక గృహ యజమానులతో కలిసి పనులను క్షేత్రస్థాయి లో పరిశీలించారు. పైప్‌లైన్ పనుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. “పదవిలో ఉన్నా.. లేకున్నా సమస్యల పరిష్కారానికి ముందుంటున్నారు.” ఈ సందర్భంగా స్థానిక గృహ యజమానులు మాట్లాడుతూ.. “పదవిలో ఉన్నా, లేకున్నా ప్రజల సమస్యలను పట్టించుకుంటూ, పిలిచిన వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న పండాల సతీష్ గౌడ్‌కు మా



హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మురుగునీటి పారుదలతో పాటు మంచినీటి సమస్యను కూడా పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గృహ యజమానులు, జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

**ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జగద్గిరిగుట్ట సీఐ సురేష్‌ను మర్యాద పూర్వకంగా ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్**

**కూకట్‌పల్లి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** : శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని స్థానిక శాసనసభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐ సురేష్లను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు, మిత్రబృందంతో కలిసి కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, సీఐ సురేష్‌లను కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్లాస్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు, వ్యాపారులు, యూనియన్ సభ్యుల సంక్షేమం కోసం అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలను నాయకులు వివరించారు. యూనియన్‌కు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా సభ్యులకు అవసరమైన సేవలు, సమావేశాలు, సమస్యల పరిష్కారానికి వేదికగా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, యూనియన్ సభ్యులు, కార్మికులు,



వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, యూనియన్ నాయకులు జిల్లా వెంకటేష్, కిషన్, వినయ్, అర్షద్, రషీద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రథమ ర్యాంక్..

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు13(ప్రజాజ్యోతి)** పదో తరగతి ఫలితాల్లో తెలుగు సబ్జెక్టులో హైదరాబాద్ నగర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. శిల్పకళావేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నారాయణ స్కూల్--వనస్థలిపురం బ్రాంచ్‌కు చెందిన తెలుగు ఉపాధ్యాయులు శ్రీ వెంకటేశ్వర్ రాజ్, శ్రీమతి ఎం.జయలను ఘనంగా సత్కరించి అభినందించారు.విద్యార్థి సాధించిన ఈ విశిష్ట విజయానికి ఉపాధ్యాయుల అంకితభావం,నిరంతర కృషి, ఉత్తమ బోధనా విధానాలు ప్రధాన కారణమని కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు. విద్యార్థులలో ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు.ఆస్పైర్ సమ్మిట్ 3.0లో ‘బెస్ట్ స్కూల్’ అవార్డు,మరోవైపు మాదాపూర్‌లో నిర్వహించిన ఆస్పైర్ సమ్మిట్ 3.0లో నారాయణ స్కూల్--వనస్థలిపురం బ్రాంచ్‌కు హైదరాబాద్ సిటీ స్థాయిలో ‘బెస్ట్ స్కూల్ అవార్డు’ లభించింది. విద్యార్థుల అత్యుత్తమ విద్యా ఫలితాలు, నాణ్యమైన బోధన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం అందజేశారు.ఒకే సందర్భంలో తెలుగు సబ్జెక్టులో హైదరాబాద్ స్థాయి ప్రథమ ర్యాంక్‌తో పాటు ‘బెస్ట్ స్కూల్’ అవార్డు దక్కడం వనస్థలిపురం బ్రాంచ్‌కు గర్వకారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ విజయాలపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో డైరెక్టర్ పి.రామాదేవి, జీఎం కె. గోపాల్‌రెడ్డి, ఏజీఎం హేమాంబర్, ఆర్ఐ రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ భవాని, డీన్ శ్రీ రామలింగం తదితరులు పాల్గొని ఉపాధ్యాయులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేలా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.







# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి ఇంస్పెక్టర్ వీరబాబు



**నందిగామ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** నందిగామ మండల పరిధిలోని మేక కూడా గ్రామ శివారులో ఉన్న నాట్కో పరిశ్రమ కార్మికులకు సైబర్ నేరాలపై నందిగామ ఇన్స్పెక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు సైబర్ మోసానికి గురి అయిన వెంటనే 19 30 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని సూచించారు ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ నిర్వాహకులు ఏ ఎస్ ఐ శ్రీనివాస్ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా ర్యాలీ ఘన విజయం -- విద్యార్థులు, యువతకు హృదయపూర్వక అభినందనలు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్: భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ ఘన విజయం సాధించింది. ఐడిపిల్ ఙ రోడ్ నుండి కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో సుమారు 4,000 మంది విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ దేశభక్తిని చాటారు.ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీ ఈటల రాజేందర్ , బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీ డి. గిరి వర్ధన్ రెడ్డి , జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని ర్యాలీకి మరింత ఉత్సాహాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్. మల్లారెడ్డి , కొల్లి మాధవి , తాదూరి శ్రీనివాస్, కాంతారావు, శేఖర్ యాదవ్, రావుల శేషగిరి, విఘ్నేష్, నల్ల జై శంకర్ గౌడ్, వేముల రమేష్, గారిగే శేఖర్, పులి బలరాం, సుబ్బారావు, నందనం దివాకర్, రాజా సదానందం, రాజేష్ చారి, ఝాన్సీ, నాగదీప్, శ్యామ్ కిరణ్ రెడ్డి, శ్రీనాథ్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.ర్యాలీలో విద్యార్థులు, యువత చూపిన ఉత్సాహం, క్రమశిక్షణ, దేశభక్తి అభినందనీయం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క విద్యార్థికి, యువతకు హృదయపూర్వక అభినందనలు మరియు ప్రత్యేక ధన్యవాదాలు.అలాగే ర్యాలీ విజయవంతం కోసం కృషి చేసిన బీజేవైఎం వాలంటీర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ సమిష్టి కృషి వల్లే ఈ తిరంగా ర్యాలీ ఇంత ఘన విజయాన్ని సాధించింది.దేశభక్తి మన గుండెల్లో తిరంగా మన చేతుల్లో భారతమాత మన హృదయాల్లో జై హింద్ భారత్ మాతాకీ జై

# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ దుండిగల్ ఇండస్ట్రీ ఏరియాలో ఓ కంపెనీలో సితేందర్ రామ్ అనే కార్మికుడు పనిచేస్తున్నాడు.. ఆ కార్మికునికి జనవరి నెల వేతనం 16000/- వేలు రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో... ఎవరైతే మనకు న్యాయం చేస్తారని తెలుసుకొని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికుడు సితేందర్ రామ్ కి జరిగిన అన్యాయం వివరించారు, వెంటనే స్పందించిన రవి హుటాహుటిన దుండిగల్ ఇండస్ట్రీ కంపెనీ యజమాన్యంతో మాట్లాడి కార్మికునీకి రావలసిన జనవరి నెల వేతనం కార్మికుడు సితేందర్ రామ్ కు పైసలు రూపంలో వేతనం మొత్తం 16000/- రూపాయలు ఇవ్వడం జరిగింది... కార్మికుడు సితేందర్ రామ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ పాల్గొన్నారు....

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న బీఎల్ఏలు, సీనియర్ నాయకులకు ఘన సన్మానం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 13(ప్రజా జ్యోతి )** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు ఎస్ ఐ ఆర్ 2026 కార్యక్రమంలో పాల్గొన్న నిజాంపేట్ డివిజన్, బండారి లేఔట్ డివిజన్, బాచుపల్లి డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లకు, సీనియర్ నాయకులను ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి కలిసి సన్మానించిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ సందర్బంగా ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పనిచేసిన బి ఎల్ ఏ లకు, సీనియర్ నాయకులకు, డివిజన్ అధ్యక్షులకు శుభాభినందనలు తెలియచేస్తూ, రానున్న రోజులలో కూడా నిబద్ధతతో పనిచేసి నూతన ఓటర్ల రిజిస్ట్రేషన్ కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పాపిరెడ్డినగర్ బస్తీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

అద్వాన్నంగా ఉన్న రోడ్లకు నూతన సిసి రోడ్లు వేయాలి... త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

వన్డే వన్ డివిజన్ లో ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ సమక్షంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్‌పల్లి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డినగర్ బస్తీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, బస్తీ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పాపిరెడ్డినగర్ కంటెస్టెడ్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ సమక్షంలో జరిగిన వన్డే వన్ డివిజన్ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజనకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్‌పల్లి జోన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్, వెంకటేశ్వరనగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డినగర్ బస్తీలో చాలా కాలంగా పలు సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వివరించారు. ముఖ్యంగా తాగునీరు, రహదారులు, వర్షపు నీటి నిల్వలు, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.

**తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

బస్తీలోని రోడ్డు నంబర్ 01, బ్లాక్--బి, రోడ్డు నంబర్ 05, బ్లాక్--సి ప్రాంతాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని చంద్రారెడ్డి తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతు న్నారని, వేసవితో పాటు సాధారణ రోజుల్లోనూ నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు నిరంత రాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**అధ్వానంగా ఉన్న రోడ్లకు కొత్త రోడ్లు వేయాలి**

బస్తీలోని రోడ్డు నంబర్ 01, 02లు చాలా కాలంగా అధ్వాన స్థితిలో ఉన్నాయని, రోడ్లపై గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆయా రోడ్లను పరిశీలించి నూతనంగా రోడ్లు నిర్మించాలని అధికారులను కోరారు.

**వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**

బస్తీలో అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని, దీంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీధర్ రెడ్డి తెలిపారు. చీకటి కారణంగా మహిళలు, వృద్ధులు బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

పనిచేయని వీధి దీపాలను తొలగించి కొత్త దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో అదనంగా మరిన్ని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. రోడ్ నెంబర్ 17 సి బ్లాక్ లో ఎల్ టి లైన్ అస్తమానం చేయబడుతుందని వెంటనే నూతన ఎల్టి లైన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్ నెంబర్ 18 సి బ్లాక్ లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు కంచెను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని వీధులను పరిశీలించి వెలుతురు సౌకర్యాన్ని మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు.



**సమస్యలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలి**

పాపిరెడ్డినగర్ బస్తీలోని సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. ప్రజల రోజువారీ జీవనానికి సంబంధించిన తాగునీరు, రోడ్లు, వర్షపు నీటి పారుదల, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బస్తీ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లి, కమిషనర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సమస్యలకు అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఉప్పల్ లో ప్రయాణీకులకు తిప్పళ్ళు తప్పేలా బస్ స్టేషన్ నిర్మాణం.

రూ.3.20 కోట్లతో ఆధునిక హంగులతో ఏర్పాటు

త్వరలోనే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు





**ఉప్పల్,ఆగస్ట్13,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ లో ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉండేలా బస్ స్టేషన్ నిర్మాణం చేపట్టబోతున్నట్టుగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

ఆధునిక హంగులతో సరికొత్తగా రూ.3.20 కోట్ల నిధులతో పనులను త్వరలోనే చేపట్టి సకాలంలో అందుబాటులోకి తేనున్నట్టుగా చెప్పారు.పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి గురువారం ఆర్టీసీ అధికారులు మేనేజర్ రామ్మోహన్, అసిస్టెంట్ మేనేజర్ రోహిణి, మెకానికల్ ఇంజినీర్ వ్యాస్ ఉప్పల్ వీటీ(వి,టీ,కామన్ ) కమాన్ ప్రాంతంలోని బస్టాండ్ ను పరిశీలించారు.రూ.కోటి 10 లక్షలతో సిమెంట్ కాంక్రీట్ డ్రైవ్‌వేలు, ప్లాట్ ఫారమ్‌లు నిర్మాణం చేయనున్నట్లుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. ఇదే కాకుండా హెవీ-డ్యూటీ సీసీ రోడ్లు, జిల్లాల,సిటీ బస్సుల బరువు ను తట్టుకునేలా అత్యంత మన్నికైన వీడిఎఫ్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణం చేస్తారన్నారు. బస్సులు ఒకదానికొకటి అడ్డురాకుండా క్రమపద్ధతిలో ఆగడానికి 8 నుండి 10 బస్ బేల ఏర్పాటు సైతం జరుగుతుందన్నారు. దీంతో మెయిన్ రోడ్డుపైకి బస్సులు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు ఉప్పల్ రోడ్డుపై ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా విశాలమైన టర్నింగ్ రేడియస్ రూపకల్పన చేస్తారన్నారు.రూ.75 లక్షలతో ప్రయాణికులకు విశాలమైన నిరీక్షణ ప్రాంగణం, వెయిటింగ్ షెడ్, ఫ్యాన్లు, లైటింగ్, స్టెయిన్‌లెస్ స్టీల్ ( ఎస్ ఎస్ ) బెంచీల సౌకర్యాలను ఏర్పాటు చేస్తారన్నారు.రూ.35 లక్షలతో సులభ్ కాంప్లెక్స్,మరుగుదొడ్ల సముదాయం, పురుషులు, మహిళలు, దివ్యాంగులకు, వయోవృద్ధులకు వేర్వేరుగా వెస్ట్రన్, ఇండియన్ శైలి మరుగుదొడ్లు నిర్మాణం చేస్తారన్నారు.ప్రయాణికులకు నిరంతర నీటి సరఫరా కోసం ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్, ఆటోమేటిక్ పంపింగ్ సిస్టమ్, వాష్ బేసిన్లు, టైల్స్ ఫ్లోరింగ్, సరైన గాలి, వెలుతురు వచ్చేలా వెంటిలేషన్ డిజైన్ వంటి సౌకర్యాలను కల్పించడం జరుగు తుందన్నారు,రూ.40 లక్షలతో ఆర్‌టీసీ సిబ్బంది విశ్రాంతి భవనం, సుదూర ప్రాంతాల నుండి వచ్చే డ్రైవర్లు, కండక్టర్లు అలసట తీర్చుకోవడానికి మంచాలు, ఫ్యాన్లు,వారి వస్తువులను భద్రపరుచు కోవడానికి లాకర్ సదుపాయం కూడా కల్పిస్తారన్నారు. రూ.30 లక్షలతో కాంపౌండ్ వాల్, ప్రాంగణ భద్రత రక్షణ గోడ బస్టాండ్ సరిహద్దు ల చుట్టూ ఉన్న పాత కాంపౌండ్ వాల్‌ను బాగుచేసి, ఎత్తు పెంచి భద్రతను పెంచడం, హై-మాస్ట్ ఎల్‌ఈడీ లైటింగ్ ఏర్పాటు జరుగుతుంది.రూ.30 లక్షలతో ప్రయాణికుల కనీస సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, ఆర్‌ఓ,తాగునీటి ప్లాంట్ ప్రయాణికులందరికీ ఉచితంగా స్వచ్ఛమైన, చల్లని తాగునీరు అందించే ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ తెల్కల మోహన్ రెడ్డి,దేవిరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మురళి కృష్ణారెడ్డి, గొరిగె ఐలయ్య, భాస్కర్, సాగ శేఖర్, సోమ జంగయ్య, పయ్యావుల మోహన్, సతీష్ గౌడ్, జగన్, శ్రీనివాస్, విజయ భాస్కర్, శ్రీధర్, విజయేందర్, రాజు, పాండు, సంపత్, భరత్, కిరణ్ గజ్జల వెంకట్ రెడ్డి,రమణ, ప్రతాప్ రెడ్డి భాసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సమస్యలపై సభలో గళమెత్తిన సర్పంచ్

సంగెం కలాన్‌లో ఇళ్ల మధ్యనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రమాదకరంగా మారినా పట్టించుకోరా అంటూ అధికారులను ప్రశ్నించిన సర్పంచ్ మీనాక్షి

పాఠశాలకు అవసమైన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్

స్పందించిన ఎమ్మెల్యే విద్య, విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు





**తాండూరు, ఆగస్టు 13, ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామంలో ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ సర్పంచ్ మీనాక్షి శ్రీనివాస్ తాండూ రు మండల సర్వసభ్య సమావే శంలో గళమెత్తారు. గ్రామంలోని ఇళ్ల మధ్యనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో అటు గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు భయాందో ళనకు గురవుతున్నారని చెప్పారు. ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫా ర్మర్‌ను వెంటనే ఇక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించాలని ఆమె సభ దృష్టికి తీసుకువచ్చా రు.ఇళ్ల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫా ర్మర్ ఉండటం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతు న్నారని సర్పంచ్ తెలిపారు. పలుమార్లు సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువచ్చినా సరైన చర్యలు తీసుకోలేదని ఆమె సభలో ప్రశ్నించారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. విద్యార్థుల తరగతులకు తగిన ఉపాధ్యాయులు లేక విద్యా వ్యవస్థ సక్రమంగా సాగడం లేదని దీంతో

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలని సర్పంచ్ ఎమ్మెల్యే ను కోరారు. విద్యార్థుల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని కోరారు.స్పం దించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గ్రామ సర్పంచ్ మీనాక్షి శ్రీనివాస్ సభలో ప్రస్తావించిన అన్ని సమస్యలపై ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్పందించారు. సంగెం కలాన్ గ్రామంలోని ఇళ్ల మధ్య ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను పరిష్కరించడంతో పాటు పాఠశా లలో ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత విద్యుత్, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించా లని సూచించారు. ఈ కార్యక్రమం లో పలువురు సర్పంచులు, అధికారులు ఉన్నారు.

# తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఘన సన్మానం

శుభాకాంక్షలు తెలిపిన అంతారం గ్రామ ప్రజలు

**తాండూరు ఆగస్టు 13 ప్రజా జ్యోతి :-** తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ వడ్డె శ్రీనివాస్ కు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో ఘన సన్మానం కల్పించింది. గురువారం రోజు జరిగిన తాండూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జంగని మొగులయ్య, బుడిగ జంగం బద్రు,



శాలువా, పూల మాలతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# భౌరంపేట్ శ్రీ దుర్గాదేవి ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవ

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ శ్రీ దుర్గాదేవి ఆలయ నూతన కమిటీని గ్రామ నాయకులు, పెద్దలు, భక్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడిగా వెంకట్రామ్ ఆనంద్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్లుగా వి . సుభాష్ రెడ్డి , కే . సందీప్ చారి , ట్రెజరర్‌గా ఈ . లక్ష్మీకాంత్ రెడ్డి , జనరల్ సెక్రటరీగా దుబ్బ విష్ణు , జాయింట్ సెక్రటరీగా కే . నవీన్ చారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే కార్యవర్గ సభ్యులుగా ఈ. కృష్ణ రెడ్డి, ఈ . జాంగా రెడ్డి, జి . బుచ్చిరెడ్డి, న్ . హన్మంత్ రెడ్డి, చింత వెంకటేష్, నామాల రాము, డి . మహేష్,శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను గ్రామ పెద్దలు, నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులంతా ఐక్యంగా పనిచేస్తూ, గ్రామస్తులు మరియు భక్తులను కలుపుకొని ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఎటువంటి భేదాభిప్రాయాలకు, బేషజాలకు తావులేకుండా అందరూ కలిసి పనిచేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పెద్దలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు సంతాపం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ డి.పోచంపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆనబోయిన రాజశేఖర్ యాదవ్ తల్లి ఆనబోయిన అంజమ్మ ఇటీవల మరణించిన నేపథ్యంలో, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని తన మద్దతును మరియు ధైర్యాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్, భాస్కర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, సర్కిల్ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, పాక్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, నాయకులు మైసయ్య గౌడ్, బైండ్ల గోపాల్, శ్రీకాంత్ యాదవ్, కట్టా సుందర్ బాబు, కుసుంబ, సాంబ రాజు, శేఖర్, మరియు స్థానికులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డినగర్ బస్తి సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే సమక్షంలో చంద్రారెడ్డి సీఎంసి కమీషనర్ కు వినతి



**కూకట్ పల్లి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి జోన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డినగర్ లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ పాపిరెడ్డినగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ సమక్షంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన కు వినతిపత్రాన్ని అందిస్తూ విజ్ఞప్తి చేసారు. అందులో ప్రధానంగా బస్తి లోని రోడ్ నే.01..బ్లాక్. బి లో రోడ్ నెం.05..బ్లాక్.. సి లి మంచినీటి సమస్య, రోడ్ నెం.01,02 లలో నూతన రోడ్డు వేయాలని, రోడ్ నెం.8.ఎ, 11.జ. ప్రజ్ఞ హై స్కూల్ వద్ద. నిత్యం రైన్ వాటర్ నిలిచిపోయి ఆ మార్గం అస్తవ్యస్తంగా తయారవ్వడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వివరించారు. అదే విధంగా బస్తి లో నిత్యం వీధి దీపాలు సక్రమంగా వేలాగిపోవడంతో రాత్రుళ్ళు ఇబ్బందికరంగా ఉందన్నారు. వెలగని వీధి దీపాలను తొలగించి కొత్తవి వేయడంతో పాటుగా మరికొన్ని కొత్త లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. పైన పేర్కొన్న సమస్యలు పరిశీలించి తక్షణమే పరిష్కరింప చేయాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీ చాముండేశ్వరి, డిజిఎం శ్రీనివాస్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నాయినేని చంద్రకాంత్ రావు, బస్తి నేతలు నరసింహులు ముదిరాజ్, ఏ.ప్రభాకర్, జిబి. కన్నారావు, మనం ఆంజనేయులు, తాటి కిరణ్, దాకూర్ తిరుపతిరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్ విస్తృత క్షేత్రస్థాయి పరిశీలన

**నల్లగండ్ల రోడ్డు, ఊర్జిత్ విల్లాస్ వద్ద నీటి నిల్వ సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశం**

**రాజపుష్ప రోడ్డులో ప్రమాదాల నివారణకు మౌలిక వసతుల సమీక్ష**

**టెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్, ఆర్.డబ్ల్యూ.ఏ ప్రతినిధులతో కలిసి పర్యటన**





**శేరిలింగంపల్లి,ఆగస్టు13 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ (ఐఏఎస్) గురువారం శేరిలింగంపల్లి జోన్,పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని టెల్లాపూర్ వార్డులో విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. స్థానిక పౌర,మౌలిక వసతుల సమస్యలను పరిశీలించి,పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో టెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ప్రతినిధులు,వివిధ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. జోనల్ కమిషనర్ పరిశీలించిన ముఖ్యమైన అంశాలు,ఆదేశాలు... నల్లగండ్ల రోడ్డు ఇక్కడ రోడ్డుపై నీరు నిలిచే ప్రాంతాన్ని జోనల్ కమిషనర్ పరిశీలించారు. డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.అలాగే ఈ ప్రాంతంలో కొత్త రోడ్డు మంజూరు కోసం తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. ఆర్.ఎమ్.సి ప్లాంట్, రోడ్ల మరమ్మతులు, ఆర్.ఎమ్.సి ప్లాంట్ సమీపంలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణ,సురక్షిత ప్రయాణం కోసం దెబ్బతిన్న రోడ్లకు వెంటనే ప్యాచ్ వర్క్ (మరమ్మతులు) చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఊర్జిత్ విల్లాస్ పరిసరాలు.. ఊర్జిత్ విల్లాస్ సమీపంలోని నీటి నిల్వ పాయింట్‌ను తనిఖీ చేశారు.డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి ఇటీవల చేపట్టిన చర్యలను సమీక్షించి,నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.రాజపుష్ప రోడ్డు రాజపుష్ప రోడ్డులో ప్రమాదాలు జరిగే అవకాశమున్న ప్రాంతాన్ని కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు.అక్కడ ఉన్న ప్రస్తుత మౌలిక సదుపాయాల పరిస్థితిని సమీక్షించి, ప్రమాదాల నివారణకు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజల సౌకర్యార్థం,మెరుగైన రోడ్డు కనెక్టివిటీ కోసం మున్సిపల్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, పౌర సమస్యలను సకాలంలో పూర్తి చేసి తగిన పరిష్కారం చూపాలని జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ అధికారులను కఠినంగా ఆదేశించారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ.. విద్యార్థులకు మెరుగైన వసతులు

**ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య.. విద్యార్థులకు బూట్లు,గుర్తింపు చిహ్నాల పంపిణీ**

**విద్యార్థులకు బూట్లు, గుర్తింపు చిహ్నాలు**

**ప్రభుత్వ బడుల్లో మెరుగైన వసతులు**

**నాణ్యమైన విద్య.. మెరుగైన వసతులు**

**చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి ఎం.చంద్రశేఖర్**






**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్ట్ 13 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంతో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా విద్యార్థులకు బూట్లు,గుర్తింపు చిహ్నాలు,పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు,అలాగే మధ్యాహ్న భోజనం,అల్పాహారం వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు.చౌడాపూర్ మండలం చాకల్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు,గుర్తింపు చిహ్నాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.చంద్రశేఖర్ విద్యార్థులకు బూట్లు,గుర్తింపు చిహ్నాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు.విద్యార్థుల భవిష్యత్తే.. రాష్ట్ర భవిష్యత్తు అనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రధానోపాధ్యాయులు బాబయ్య, గ్రామ స్థానిక సర్పంచ్ పటేల్ చెన్నయ్య,ఆప్ చైర్మన్ గౌరమ్మ రాములు,గ్రామ కమిటీ అధ్యక్షులు విజయ్,గ్రామ నాయకులు హన్మంత్,బొక్క చెన్నయ్య,అనిల్ కుమార్,చెంచు వెంకటయ్య,సామి,నరిములు,సుధాకర్,మేకల రఘు,భాస్కర్,ఉపాధ్యాయుల బృందం,గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోండి

**ఈ నెల 31లోగా అర్హులు దరఖాస్తు చేసుకోవాలి -- వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వారాల సిరాజుద్దీన్**

**మోమిన్‌పేట్. ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకం కింద కొత్తగా రెండు లక్షల పెన్షన్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల సిరాజుద్దీన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పెన్షన్ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన, అర్హత కలిగిన కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు తదితర అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ పొందని వారు ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని వారాల సిరాజుద్దీన్ కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు ముగిసేలోపు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తులను సమర్పించుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పథకాలు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, వడ్లకు రూ.500 బోనస్ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని వారాల సిరాజుద్దీన్ కోరారు. చేయూత



పెన్షన్‌కు అర్హత ఉన్న వారు గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శ్రీ రామ ఆక్వా వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్,ఆగస్ట్13,(ప్రజాజ్యోతి):** వెంకట్ రెడ్డి నగర్ వాస్తవ్యులు రామాదేవి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామ ఆక్వా వాటర్ ప్లాంట్ గుడిషా హోటల్ దగ్గర ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ నాయకుడు ఉప్పల్ నియోజకవర్గం యువజన కంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరై, వాటర్ ప్లాంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ "మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ విశేషంగా రాణించాలి. స్వయంశక్తితో ముందుకు వచ్చి వ్యాపార, సామాజిక రంగాల్లో తమ ప్రతిభను చాటుకోవాలి. మహిళలు ఆర్థికంగా సామాజికం గా బలోపేతమైనప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.



# వందేమాతరం స్ఫూర్తితో యువత కదలాలి

**దేశభక్తి.. సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలి**

**చేవెళ్లలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా యువ సమ్మేళనం**





**చేవెళ్ల ఆగస్టు 13(ప్రజా జ్యోతి):** 'వందేమాతరం' గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేవెళ్లలో యువ సమ్మేళనం నిర్వహించారు. పట్టణంలోని కేజీఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమానికి యువత భారీగా తరలివచ్చారు. సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' గీతం ప్రజల్లో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంచిందన్నారు. నేటి యువత దేశ చరిత్ర, సంస్కృతి, విలువలను తెలుసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, ఐక్యతా భావం పెంపొందించడమే యువ సమ్మేళనం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చేవెళ్ల ఖండ సంఘ చాలక్ బిల్లపాటి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేరుస్తున్న ఉప్పల ట్రస్ట్



**తలకొండపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** నిరుపేదల సొంతింటి కలకై ఎల్లప్పుడూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలిపారు.తలకొండపల్లి మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పూర్తి ఇండ్లు,అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండల కేంద్రానికి చెందిన పెరుమల్ల నారాయణ ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ పనులకు తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తమ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబాల ఇంటి నిర్మాణం కోసం స్లాబ్ కొరకు స్టీల్,సిమెంట్ ను గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలిత జోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,వార్డు సభ్యులు నాయిని లక్ష్మీకాంత్ గౌడ్,మల్లేశ్వరి జంగయ్య,పొతుగంటి మల్లేష్,పెరుమల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రనగర్ వాసులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహమ్మద్ రఫీక్



**ఉప్పల్,ఆగస్ట్13,(ప్రజాజ్యోతి):** రామంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ లో ఎన్నో ఏళ్లుగా వంగిపోయి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల సమస్యను స్థానికులు రామంతపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ దృష్టికి తీసుకువచ్చారు,విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన మహమ్మద్ రఫీక్ సమస్యను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు విద్యుత్ అధికారులతో చర్చించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వెంటనే రెండు నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించడం జరిగింది. మాటలు కాదు చేతల్లో చూపించే నాయకత్వం! ప్రజల సమస్యే తన సమస్యగా భావించి పరిష్కారం చూపిస్తున్న మహమ్మద్ రఫీక్ ఇంద్రానగర్ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నాయకుడు మహమ్మద్ రఫీక్. పలువురు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూస సత్తయ్య ఆదినారాయణ గౌడ్ అంగాల సందీప్ జిమ్ గంగపుత్ర భాస్కర్ వెంకటేష్ పూస మల్లికార్జున్ పూస బాలరాజ్ ఎం డి షకీల్ యువజన కాంగ్రెస్ నాయకులు స్వామి బబ్లు గౌడ్ మహేష్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

**మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు13(ప్రజాజ్యోతి):** బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ పురస్కార గ్రహీత మురళీ మోహన్ ను ఘనంగా సత్కరించిన నరెడ్కో తెలంగాణ






**శేరిలింగంపల్లి,ఆగస్టు13 (ప్రజాజ్యోతి):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా 2026 జూన్ 23న పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న తమ మార్గదర్శకులు,మాజీ అధ్యక్షుడు మాగంటి మురళీ మోహన్ ను నరెడ్కో తెలంగాణ ఘనంగా సత్కరించింది.సినిమా కళలు,ప్రజా సేవ,స్థిరాస్థి రంగం,దాతృత్వం, పరివర్తనాత్మక సామాజిక పురోగతి వంటి రంగాలలో అర్ధ శతాబ్దానికి పైగా ఆయన చేసిన అసాధారణమైన సేవలకు గాను ఈ ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం ఆయన అందుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, తెలంగాణ శాసన మండలి సభ్యులు (ఎమ్మెల్సీ) తనిపర్తి భాను ప్రసాద్ రావు అతిథిగా హాజరయ్యారు.హైదరాబాద్‌లో ఉన్న ది డెబ్యూ'లో ఈ ఆత్మీయ సత్కార కార్యక్రమం జరిగింది.మురళీ మోహన్ సాధించిన అద్భుతమైన విజయాలను స్మరించుకోవడానికి, ఆయనకు లభించిన ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాన్ని వేడుకగా జరుపుకోవడానికి ప్రముఖులు,కీలక పరిశ్రమ భాగస్వాములు , స్థిరాస్థి వర్గానికి చెందిన ప్రముఖులు హాజరయ్యారు.ఐదు దశాబ్దాలకు పైగా సాగిన తన విశిష్టమైన కెరీర్‌లో,నటుడిగా, నిర్మాతగా, పారిశ్రామికవేత్తగా,పరోపకారిగా,ప్రజా సేవకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని మురళీ మోహన్ సంపాదించుకున్నారు.దాదాపు 350కి పైగా చలనచిత్రాలలో అద్భుతమైన నటనను ప్రదర్శించిన ఆయన, ప్రతిష్టాత్మకమైన జయభేరి బ్యానర్‌పై విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలను రూపొందించారు.తెలుగు సినిమా,విస్తృత భారతీయ చలనచిత్ర పరిశ్రమ పరిణామంలో కీలక పాత్ర పోషించారు. సినిమారంగానికి అతీతంగా ,ప్రజాసేవ, సామాజిక సంక్షేమం పట్ల తనకున్న నిబద్ధతకుగానూ మురళీ మోహన్ విస్తృత స్థాయి గుర్తింపునూ పొందారు. మురళీ మోహన్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల విద్యకు ఆయన మద్దతునిచ్చారు.ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలకు, సామాజిక సంక్షేమంపై దృష్టి సారించిన కార్యక్రమాలకు అండగా నిలుస్తున్నారు. పార్లమెంట్ సభ్యునిగా ఆయన పదవీకాలం,సామాజిక కార్యక్రమాలలో నిరంతర భాగస్వామ్యం దేశ నిర్మాణం పట్ల ఆయనకున్న నిబద్ధతను మరింతగా ప్రతిబింబించాయి. రియల్ ఎస్టేట్ రంగంలో మురళీ మోహన్‌ను ఒక పరిశ్రమ నాయకుడిగా,మార్గదర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.తన పారిశ్రామిక నాయకత్వంతో పాటు నరెడ్కో తెలంగాణతో సుదీర్ఘ అనుబంధం ద్వారా మురళీమోహన్ హైదరాబాద్ స్థిరాస్థి రంగం రూపుదిద్దుకోవడంలో కీలక పాత్ర పోషించారు.పరిశ్రమలో వృత్తి నైపుణ్యం,పారదర్శకతను పెంపొందించడంతో పాటు,పరిశ్రమ--ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం,సహకారం కోసం ఆయన నిరంతరం కృషి చేశారు.ఈ సందర్భంగా నరెడ్కో తెలంగాణ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి కొప్పుల మాట్లాడుతూ... మురళీ మోహన్ కి పద్మశ్రీ లభించడం నరెడ్కో తెలంగాణ కుటుంబం మొత్తానికి గర్వకారణం. నటునిగా, పారిశ్రామికవేత్తగా, ప్రజాసేవ, దాతృత్వం... ఇలా విభిన్న రంగాల్లో ఆయన ప్రస్థానం అసాధారణ ప్రతిభకు ప్రతీకగా నిలిచింది. అంతేకాకుండా విద్య, సామాజిక సంక్షేమం, సమాజాభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత మరింత స్ఫూర్తిదాయకం. ఆయన చేసిన సేవలు ఎందరో జీవితాలను స్పృశిస్తూ,సమాజంపై చెరగని ముద్ర వేశాయి అని అన్నారు.సాదర సత్కారాన్ని స్వీకరించిన అనంతరం మాగంటి మురళీ మోహన్ మాట్లాడుతూ..ఈ అసాధారణ జాతీయ గౌరవాన్ని నేను వినమ్రతతో స్వీకరిస్తున్నాను. నరెడ్కో తెలంగాణ కుటుంబం నాపై చూపుతున్న ఆప్యాయత, అభిమానానికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను.నా జీవిత ప్రస్థానంలో ఎప్పుడూ కూడా సమాజానికి తిరిగి ఏదో ఒకటి అందించాలని,ప్రజల జీవితాలను మెరుగుపరిచే అవకాశాలను సృష్టించాలనే నమ్మకంతోనే ముందుకు సాగాను.ఈ గుర్తింపు ఆ ఆదర్శాల దిశగా నా కార్యకలాపాలను కొనసాగించడానికి నన్ను ప్రేరేపిస్తుంది అని అన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... మురళీ మోహన్ వ్యక్తిత్వ స్థాయి ప్రజా చర్చను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుంది అని అన్నారు.

# బాధ్యతలతో కూడిన నాయకత్వమే నిజమైన పదవికి గౌరవం

**గౌరవ అతిథిగా ఏజీఎం వెంకట్ రెడ్డి, ముఖ్య అతిథులుగా ఎస్సైలు వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ**






**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు13(ప్రజాజ్యోతి)** శ్రీ చైతన్య స్కూల్--ఖల్సా సీబీఎస్ఈ బ్రాంచ్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇన్వెస్టిచర్ సెరిమనీ కార్యక్రమం గురువారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి. రాజ్యలక్ష్మి మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు వెంకట్‌రెడ్డి, లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం ఎం.వెంకట్‌రెడ్డి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. హైస్కూల్ కోఆర్డినేటర్ జె. రవికుమార్, ప్రైమరీ కోఆర్డినేటర్ రుబీనా ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులకు అతిథులు బ్యాడ్జీలు అందజేసి,వారికి అప్పగించిన బాధ్యతలను వివరించారు. అనంతరం విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాలలో క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యత, నాయకత్వం, సేవాభావం వంటి విలువలను పాటిస్తూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఎస్సై లు వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నాయకత్వ బాధ్యతలు చేపట్టిన విద్యార్థులు సహ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, పదవిని గౌరవంగా భావించడమే కాకుండా దానికి అనుగుణంగా బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించాలని సూచించారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా, సమర్థవంతమైన నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం,గౌరవ అతిథి ఎం.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో డీన్ జె. ఉమాకాంత్,లీడ్ బ్యాచ్ ఇన్‌చార్జ్ బి. అరుణ, ప్రైమరీ ఇన్‌చార్జ్ ఎ. దీపిక, ఏఓ శేఖర్,జోనల్ పెట్ అయోధ్య, బ్రాంచ్ పెట్స్ అనిల్,అఖిల, ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, సేవా దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఇన్వెస్టిచర్ సెరిమనీ విజయవంతంగా ముగిసింది.

# ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**రాజేంద్రనగర్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనిని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను గురువారం సిపిఐ నాయకులతో కలిసి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్యోగ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని, ఆ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో సెప్టెంబర్ 17 నుండి 21 వరకు జిల్లావ్యాప్తంగా రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.రంగారెడ్డి జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి కావాలంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు జిల్లాలో విద్యారంగాన్ని వైద్య రంగాన్ని అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.పట్టణ ప్రాంతాలకు గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానమయ్యే రహదారులను తక్షణమే అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లాలో విస్తృతంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చి కోట్లు దండుకుంటున్నారు. కానీ రాబోయే కాలంలో దీని ద్వారా ఆహార కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని అన్నారు.వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చేటప్పుడు ప్రభుత్వం చట్టాలను పర్యనులోకి తీసుకోవాలని ఆయన సూచించారు.ఈనెల 17న చేవెళ్ల పట్టణంలో ప్రారంభం అవుతుందని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెలికంటి సత్యం హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పర్వతాలు, యాదిరెడ్డి, ఓరుగంటి యాదయ్య, రామకృష్ణ, జంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ, ప్రభు, లింగం, నరసింహారెడ్డి, యాదగిరి, నీలమ్మ, శేర్లింగంపల్లి మండల కార్యదర్శి చందు యాదవ్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సురేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ ఆక్వా వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,ఆగస్ట్13,(ప్రజాజ్యోతి):** వెంకట్ రెడ్డి నగర్ వాస్తవ్యులు రామాదేవి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామ ఆక్వా వాటర్ ప్లాంట్ గుడిషా హోటల్ దగ్గర ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ నాయకుడు ఉప్పల్ నియోజకవర్గం యువజన కంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరై, వాటర్ ప్లాంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ "మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ విశేషంగా రాణించాలి. స్వయంశక్తితో ముందుకు వచ్చి వ్యాపార, సామాజిక రంగాల్లో తమ ప్రతిభను చాటుకోవాలి. మహిళలు ఆర్థికంగా సామాజికం గా బలోపేతమైనప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని తుమ్మలకుంట గ్రామానికి చెందిన జర్పులావత్ హతిరాం ఇటీవల పరమపదించారు.ఈ విషయం తెలుసుకున్న తుమ్మలకుంట తండా మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ గురువారం జర్పులావత్ హతిరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా రూ. 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవుల నాయక్,ముడావత్ దేశ్ నాయక్,ఉప సర్పంచ్ జర్పులావత్ రవి, నాయకులు ముడావత్ మన్య నాయక్,కుమార్ నాయక్,పంతు,నవీన్,హరి,రూప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాసిం భాయ్ తండాలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు





**మేడ్చల్, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)**: ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని కాసిం భాయ్ తండా 2వ వార్డులో తీజ్ పండుగ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తండా ప్రజలు సంప్రదాయబద్ధంగా తీజ్ పండుగను నిర్వహిస్తూ, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి తోపాటు ఎల్లంపేట్ మున్సిపల్ చైర్మన్ లావుడియా శ్రీదేవి రమేష్, వైస్ చైర్మన్ రజిత దేవేందర్, కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్, మహేశ్వరి రాజేష్ తదితరులు పాల్గొని తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని, తరతరాలుగా కొనసాగుతున్న ఆచారాలను కాపాడుతూ పండుగను నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా కాసిం భాయ్ తండాలో సందడి నెలకొంది. తండా ప్రజలు సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. 2వ వార్డు కౌన్సిలర్ శారద రాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలు ఘనంగా ముగిశాయి.

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి: చైర్‌పర్సన్ రజిత వెంకటేష్

**నంబర్ వన్ హైస్కూల్‌లో విద్యార్థులకు షూస్ పంపిణీ -- ప్రభుత్వ విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి**





**పరిగి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని నంబర్ వన్ హైస్కూల్‌లో విద్యార్థులకు గురువారం షూస్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని సమగ్ర అభివృద్ధి సాధించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడంతో పాటు పాఠశాలల్లో అల్పాహారాన్ని కూడా అందిస్తోందని తెలిపారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి ఆహ్లాదకర వాతావరణంలో బోధన జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆరిఫ్ పటేల్, ఎజాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ అయ్యూబ్, కో-ఆప్షన్ సభ్యులు అక్బర్ హుస్సేన్, ఆనంఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ తిరంగా ర్యాలీ లో పాల్గొన్న

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** మన జాతీయ జెండా 140 కోట్ల భారతీయుల ఆత్మగౌరవానికి,స్వాతంత్రం కోసం ఎందరో సమరయోధుల త్యాగానికి,మన ఐక్యతకు ప్రతీక...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.ఆగస్టు 15 వరకు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రతి ఒక్కరూ వారి ఇళ్లపై వ్యాపార సంస్థలపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరిన...గచ్చిబౌలి తాజమాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.స్వాతంత్ర సమరయోధులు స్మరించుకునేందుకు,మన దేశభక్తిని,ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పేందుకు మన కేంద్ర ప్రభుత్వం,మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం గచ్చిబౌలి డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నానక్ రామ్ గూడ నుండి గోపనపల్లి వరకు చేపట్టిన తిరంగా ర్యాలీ లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జాతీయ జెండా మన 140 కోట్ల భారతీయుల ఆత్మగౌరవానికి,స్వాతంత్రం కోసం ఎందరో సమరయోధుల త్యాగానికి, మన ఐక్యతకు ప్రతీక అని తెలుపుతూ,మన ప్రధాని నరేంద్ర మోదీ మనం ప్రతి పండగ ప్రతి ఇంటిలో ఎలా చేసుకుంటామో స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా ప్రతి ఇంట్లో ఒక పండుగలా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగిందని, మనం ప్రతి ఇంటిపై మన తిరంగా ఎగరవేయడం వల్ల పిల్లల్లో.. చిన్ననాటి నుంచే దేశం పట్ల భక్తి, గౌరవం,బాధ్యత పెరుగుతాయన్నారు,స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవడానికే ఇదొక గొప్ప అవకాశమని,అలాగే సరిహద్దుల్లో ఎండనక, వాననక రాత్రింబవళ్లు మనల్ని కాపాడుతున్న సైనికులకు గౌరవప్రదంగా వందనం సమర్పించే వేదిక ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమమన్నారు, అలాగే మనకు కావలసిన వస్తువులను మనమే తయారు చేసుకుందాం,మన వస్తువులనే వాడుదాం, వికసిత్ భారత్ లో ప్రతి ఒక్కరం భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు, ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరూ మన ఇళ్లపై, వ్యాపార సంస్థలపై జాతీయ జెండాను ఎగురవేసి.. మన దేశభక్తిని ప్రపంచానికి తెలియజేద్దామన్నారు,ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంత్ నాయక్,డివిజన్ అధ్యక్షులు శివా సింగ్, సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్, స్వామి గౌడ్,లక్మన్,నరేందర్ యాదవ్,దయాకర్,కిషన్ గౌలి,తిరుపతి, ప్రకాష్,సూర్య,లక్ష్మణ్,బబ్లూ సింగ్, రాజు,దినేష్ యాదవ్,రాకేష్, ఆసవరి,అంబన్, ప్రసాద్,శేఖర్,సుమన్, శ్రీశైలం, రవీంద్ర ,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ఈ నెల 18న జరిగే భారీ దీక్షను విజయవంతం చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామచందర్**

**రాజేంద్రనగర్, ఆగష్టు 13 (ప్రజా జ్యోతి)** ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామచందర్ అన్నారు.

ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.వై. ప్రణయ్ అధ్యక్షతన గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో సీపీఎం పార్టీ, అనుబంధ ప్రజా సంఘాలు ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.




ఈ సమావేశానికి చేవెళ్ల, షాద్‌నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గాల నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రామచందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ, విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. యువత, విద్యార్థులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 18న నిర్వహించే దీక్షకు చేవెళ్ల, షాద్‌నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గాల నుంచి విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్రకుమార్, ప్రజా సంఘాల నాయకులు శ్రీనునాయక్, శేఖర్, శ్రీకాంత్, కృష్ణ, అరుణ్, ప్రశాంత్, కుర్మయ్య, పుల్లారావు, రుద్రాక్ష, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# బోనాలకు వచ్చే భక్తులకు ఆలయాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేయాలి

**ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి**

**అధికారులను కోరిన పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,ఆగస్టు 13(ప్రజాజ్యోతి)** ఉప్పల్ లో బోనాల పండుగను పురస్కరించుకొని శ్రీ పోచమ్మ ,మహంకాళి అమ్మ ఆలయాల వద్ద అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.మున్సిపల్ అధికారులతో కలిసి గురువారం పరమేశ్వర్ రెడ్డి రజితపరమేశ్వర్ రెడ్డి పోచమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఏర్పాటు చేయాల్సిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ లో అన్ని అమ్మవారి ఆలయాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా వసతులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా దేవాలయాల ప్రాంగణంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మరియు అన్ని ఆలయాల వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్,ఏఈ రాజ్ కుమార్,సానిటేషన్ అధికారులు నీలిమ,పుష్పలత ఈగ ఆంజనేయులు ముదిరాజ్ తెల్కల మోహన్ రెడ్డి,దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మురళి కృష్ణారెడ్డి, గొరిగే ఐలయ్య, భాస్కర్, సాగ శేఖర్, సోమ జంగయ్య, పయ్యావుల మోహన్, సతీష్ గౌడ్, జగన్, శ్రీనివాస్, విజయ భాస్కర్, శ్రీధర్, విజయేందర్, రాజు, పాండు, సంపత్, భరత్, కిరణ్ గజ్జల వెంకట్ రెడ్డి రమణ ప్రతాప్ రెడ్డి భాసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు,


# గచ్చిబౌలి డివిజన్ తిరంగా ర్యాలీ లో పాల్గొన్న

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**




**శేరిలింగంపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** మన జాతీయ జెండా 140 కోట్ల భారతీయుల ఆత్మగౌరవానికి,స్వాతంత్రం కోసం ఎందరో సమరయోధుల త్యాగానికి,మన ఐక్యతకు ప్రతీక...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.ఆగస్టు 15 వరకు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రతి ఒక్కరూ వారి ఇళ్లపై వ్యాపార సంస్థలపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరిన...గచ్చిబౌలి తాజమాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.స్వాతంత్ర సమరయోధులు స్మరించుకునేందుకు,మన దేశభక్తిని,ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పేందుకు మన కేంద్ర ప్రభుత్వం,మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం గచ్చిబౌలి డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నానక్ రామ్ గూడ నుండి గోపనపల్లి వరకు చేపట్టిన తిరంగా ర్యాలీ లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జాతీయ జెండా మన 140 కోట్ల భారతీయుల ఆత్మగౌరవానికి,స్వాతంత్రం కోసం ఎందరో సమరయోధుల త్యాగానికి, మన ఐక్యతకు ప్రతీక అని తెలుపుతూ,మన ప్రధాని నరేంద్ర మోదీ మనం ప్రతి పండగ ప్రతి ఇంటిలో ఎలా చేసుకుంటామో స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా ప్రతి ఇంట్లో ఒక పండుగలా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగిందని, మనం ప్రతి ఇంటిపై మన తిరంగా ఎగరవేయడం వల్ల పిల్లల్లో.. చిన్ననాటి నుంచే దేశం పట్ల భక్తి, గౌరవం,బాధ్యత పెరుగుతాయన్నారు,స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవడానికే ఇదొక గొప్ప అవకాశమని,అలాగే సరిహద్దుల్లో ఎండనక, వాననక రాత్రింబవళ్లు మనల్ని కాపాడుతున్న సైనికులకు గౌరవప్రదంగా వందనం సమర్పించే వేదిక ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమమన్నారు, అలాగే మనకు కావలసిన వస్తువులను మనమే తయారు చేసుకుందాం,మన వస్తువులనే వాడుదాం, వికసిత్ భారత్ లో ప్రతి ఒక్కరం భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు, ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరూ మన ఇళ్లపై, వ్యాపార సంస్థలపై జాతీయ జెండాను ఎగురవేసి.. మన దేశభక్తిని ప్రపంచానికి తెలియజేద్దామన్నారు,ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంత్ నాయక్,డివిజన్ అధ్యక్షులు శివా సింగ్, సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్, స్వామి గౌడ్,లక్మన్,నరేందర్ యాదవ్,దయాకర్,కిషన్ గౌలి,తిరుపతి,ప్రకాష్,సూర్య,లక్ష్మణ్,బబ్లూ సింగ్, రాజు,దినేష్ యాదవ్,రాకేష్, ఆసవరి,అంబన్, ప్రసాద్,శేఖర్,సుమన్, శ్రీశైలం, రవీంద్ర ,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని 22-ఖా సమస్యలపై కలెక్టర్ మనూ చౌదరితో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భేటీ



**ఉప్పల్,ఆగస్టు13(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన 22-ఖా భూముల సమస్యపై ఉప్పల్‌శ్రీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ని కలిసి చర్చించారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో 22-ఖా కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యను పరిశీలించి తగిన పరిష్కారం చూపించాలని కోరారు.ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# అగ్రి సెట్ దరఖాస్తు దాఖలు గడువు ఆగస్టు 31 వరకూ పొడిగింపు

**పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**



**రాజేంద్రనగర్, ఆగష్టు 13 (ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రిసెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్ -2026 కు దరఖాస్తులు దాఖలు చేసుకునే గడువు పొడిగించినట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. ఆసక్తి, అర్హతలు కల అభ్యర్థులు ఆగస్టు 31 వ తేదీ వరకూ ఆన్ లైన్ లో దరఖాస్తు లు దాఖలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. వ్యవసాయ డిప్లమా, వ్యవసాయ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులు పూర్తి చేసుకుని బీ ఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్, బీ టెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ ) కోర్సులలో ప్రవేశం పొందాలని కోరుకునే వారు ఈ అగ్రిసెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్ -2026 రాయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ హ్ట్ఠ్పాం://జూయ్ఝబ.వఎబ.ఆఅ లో చూడవలసింది గా అల్దాస్ జానయ్య సూచించారు.

# పెద్దు రమాదేవి వీరభద్రరావు దంపతులకు 50వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**ఉప్పల్,ఆగస్టు13,(ప్రజాజ్యోతి)** హెచ్‌బీ కాలనీ డివిజన్ వెంకటేశ్వరనగర్ కాలనీవాసులు పెద్దు రమాదేవి, వీరభద్రరావు దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దంపతుల అన్యోన్య దాంపత్య జీవితం ఇలాగే కలకాలం ఆనందంగా, ఆరోగ్యంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ వారికి, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం వెంకటేశ్వర స్వామి శివలింగ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి,కొత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రేగులకుంట సర్వే నంబర్ 151 ప్రభుత్వ భూమిని కాపాడండి: కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రేగుల కుంట, స. నెం. 151, ప్రభుత్వ భూమిని కాపాడి, నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేయండి జనం కోసం, అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు.రేగుల కుంట సర్కారీ, హఫీజ్ పేట్ స. నెం. 151 అని తేలాక,తహసీల్దార్,ఆర్డీవో చివరకు ఏడీ రిపోర్టులు కూడా ప్రభుత్వ భూమి అని తేలాక ఇంకా నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయని,ఎందుకు మౌనంగా ఉన్నారని శేరిలింగంపల్లి తహసీల్దార్ మహిపాల్ రెడ్డిని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ప్రశ్నించారు.వెంటనే చర్యలు తీసుకొని కాపాడాలని కోరడంతో తహసీల్దార్ కార్యాలయం లో కదలిక వచ్చింది అని భాస్కర్ రెడ్డి తెలిపారు.

**చర్యలు తీసుకుంటాం -తహసీల్దార్**

జీహెచ్ఎంసీ అనుమతులను రద్దు చేయాలని లేఖ రాస్తున్నామని మరింత కఠినంగా వ్యవహరిస్తామని,నిర్మాణాలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడుతామని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డికి తహసీల్దార్ మహిపాల్ రెడ్డి హామీనిచ్చారు. సంబంధిత డిప్యూటీ తహసీల్దార్ కు మౌఖిక ఆదేశాలను జారీ చేశారు.

# హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డిని సస్పెండ్ చేయాలి

**టీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తీన్మార్ మల్లన్న బృందం**



**చేవెళ్ల, ఆగస్టు 13(ప్రజా జ్యోతి):** చేవెళ్లలోని దాబాలో జరిగిన ఘటనలో దాడికి పాల్పడ్డ హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్‌యాదవ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి బంగారు నరసయ్య డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న ఆదేశాలతో గురువారం టీఆర్‌పీ నాయకులు బాధితుడు చాకలి సుదర్శన్ ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సీఐ నరేందర్‌రెడ్డిని కలిసి ఘటన, కేసు వివరాలపై ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దాబా మేనేజర్ చాకలి సుదర్శన్, సిబ్బందిపై జరిగిన ఘటన బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. దాడికి పాల్పడిన హెడ్ కానిస్టేబుల్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పోలీస్ శాఖ, ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని అన్నారు. బీసీలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు జనార్ధన్, వనం పద్మ, బండారు విజయలక్ష్మి, మండల అధ్యక్షుడు అశోక్, నాయకులు జయరాజ్, రాజు, చేవెళ్ల రజక సంఘం నేతలు జంగయ్య, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీరాములు, గుండాల శ్రీనివాస్, న్యాలట మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ సృజన

**శేరిలింగంపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా గురువారం వివేకానంద నగర్ కాలనీ సొసైటీ కార్యాలయం నందు సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి సృజన,జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్,డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి తో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు.రంగారావు మాట్లాడుతూ... సృజన మేడం కి తెలియజేసిన అంశాలు ఏమనగా వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంలో వివేకానంద నగర్ కాలనీ డివిజన్,వెంకటేశ్వర నగర్ డివిజన్ రెండు డివిజన్లో వారికి సంబంధించిన వారిని పిలవడం అన్ని కాలనీలా వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులకి తెలుపకపోవడం, సర్ లో పొలిటికల్ పార్టీస్ ఇన్వాల్వ్ చేసిన విధంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడంలో కూడా పొలిటికల్ పార్టీస్ ని ఇన్వాల్వ్ చేసినట్లయితే బాగుంటుందని,ముఖ్యంగా రెండు డివిజన్లకి సంబంధించినటువంటి సమస్యలు నాలా పొడవునా రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేయడం , నాళా లో ఉన్నటువంటి సివరేజ్ లైను డ్యామేజ్ అయి సేవరేజ్ వాటర్ పూర్తిగా నాళా లో ప్రవహించడం వలన వచ్చే దుర్వాసన వలన చుట్టుపక్కల కాలనీల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కెసిఆర్ ప్రభుత్వంలో కాజా కుంటలో 10 ఎంఎల్ డి గా ఉన్నటువంటి సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును 20 ఎం.ఎల్.డి గా చేసినారు కావున దాంట్లో వాడకం కూడా లేదు కాబట్టి ఇప్పటికైనా ఆ లైన్ ను బాగు చేయడం లేదా కొత్తగా వేయడం చేసి సేవరేజ్ వాటర్ ని మొత్తం ఎస్ టి పి సెవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లోకి పంపించే విధంగా చేయాలని అలాగే ఆస్బెస్టాస్ కాలనీ సొసైటీ కార్యాలయం నుండి కమల ప్రసన్న నగర్ పైప్లైన్ రోడ్ బ్రిడ్జి వరకు నాలా రిటర్నింగ్ పనులు మంజూరు చేయాలని,రోడ్స్,శానిటేషన్, వీధిదీపాలు కూడా సరిగా పనులు చేయడం లేదని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత నుండి ఇప్పటివరకు ఈ రెండు డివిజన్లకు సంబంధించి పనులు ఏమీ మంజూరు చేయలేదని ఇప్పటికైనా రెండు డివిజన్లో సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకి నిధులు మంజూరు చేయాలని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సేవరేజ్ బోర్డ్ సంబంధించినటువంటి పనులు చాలా ఉన్నాయని వారి దగ్గర ఫండ్స్ లేవని మరి మీరు వారి తోటి కోఆర్డినేషన్ చేసి మంజూరు చేయించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో వాటర్ బస్ అండ్ సీవరేజ్ బోర్డ్ డీజీఎం శ్రీనివాస్ రాజు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్పల్లి జోనల్ కి సంబంధించిన వివిధ విభాగాల అధికారులు రెండు డివిజన్ల లకు సంబంధించిన వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమ సమాజం కోసం పోరాడుతాం

**గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ కమిటీల పునర్నిర్మాణం చేపట్టాలి**

**సెప్టెంబర్ 9న ఛలో వరంగల్.. జాతీయ సదస్సు**

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ**



**చేవెళ్ల, ఆగస్టు 13(ప్రజా జ్యోతి):** మత దురహంకారం, కుల వివక్ష, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం ఉద్యమిస్తామని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో ఇన్‌చార్జి బ్యాతల శివశంకర్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, అనుబంధ విభాగాల నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.. కుల వ్యవస్థ కారణంగానే పేద వర్గాలు అనేక సంవత్సరాలుగా అణచివేతకు గురవుతున్నాయని అన్నారు. కుల వివక్ష, దోపిడీ లేని సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

గౌతమ బుద్ధుడు, సంత్ రవిదాస్, పూలే, అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, కాన్షీరామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. మాదిగలతో పాటు పేద, అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ఉద్యమించాలని అన్నారు. అన్ని సామాజిక శక్తులను కలుపుకొని పీడిత వర్గాల విముక్తి కోసం పనిచేయాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల కమిటీలు రద్దయిన నేపథ్యంలో అన్ని గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని ఉపేందర్ మాదిగ సూచించారు. సమాజం కోసం పనిచేసే వారితో పాటు విద్యావంతులకు కమిటీల్లో ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. సంస్థాగతంగా పునర్నిర్మాణం చేపట్టి ఎమ్మార్పీఎస్ ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులను ఉద్యమంలోకి తీసుకొచ్చి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాడాలని కోరారు. పేద వర్గాల భవిష్యత్తు కోసం అన్ని వర్గాలను కలుపుకొని శక్తివంతమైన సామాజిక శక్తిగా ఎదగాలని అన్నారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీల జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సును విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ఎమ్మెస్ పి మాజీ జిల్లా అధ్యక్షుడు రావుగళ్ల బాబూ మాదిగ, మాజీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకర్‌రావు మాదిగ, కాడిగళ్ల ప్రవీణ్‌కుమార్ మాదిగ, ఊరెంట ప్రవీణ్‌కుమార్ మాదిగ, కొండిగారి మహేందర్ మాదిగ, మల్కి ప్రవీణ్, చందు, శాంతికుమార్, రాజు, మహేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్లు మూశారు.. కట్టేశారు

**నోటీసులిచ్చి చేతులు దులుపుకున్న అధికారులు**

**నోటీసులను బేఖాతరు చేసి యథేచ్ఛగా ఫామ్‌హౌస్ నిర్మాణం పూర్తి చేసిన యజమాని**

**అక్రమ నిర్మాణం వెనుక 'నేత' పలుకుబడి ఉందా?**

**అధికారుల తీరుపై గ్రామస్తుల అనుమానాలు**

**చేవెళ్ల, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** అధికారులు నోటీసులు ఇచ్చారు.. అంతే! ఆ తర్వాత ఏం జరిగిందో పట్టించుకోలేదు. దీంతో నోటీసులను బేఖాతరు చేసిన ఫామ్‌హౌస్ యజమాని యథేచ్ఛగా నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక ఓ స్థానిక నేత పలుకుబడి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేవెళ్ల మండలం కుమ్మెర గ్రామంలో అక్రమ ఫామ్‌హౌస్‌ల నిర్మాణాలు జోరందుకున్నాయి. గ్రామంలోని సర్వే నంబర్ 199లో ఎలాంటి గ్రామపంచాయతీ అనుమతులు లేకుండానే ఫామ్‌హౌస్ నిర్మాణం చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. దీనిపై కొంతమంది గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో కుమ్మెర గ్రామపంచాయతీ కార్యదర్శి యజమాని ఎండీ జాహిద్ షరీఫ్‌కు నోటీసులు జారీ చేశారు. అయితే నోటీసులను ఏమాత్రం పట్టించుకోకుండా సదరు యజమాని నిర్మాణాన్ని కొనసాగించి పూర్తి చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మరోసారి ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు లేకపోవడంపై వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నేత అండదండతోనే అధికారుల నోటీసులను పట్టించుకోకుండా నిర్మాణం పూర్తి చేసినట్లు గ్రామస్తులు అంటున్నారు. గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న ఫామ్‌హౌస్ యజమానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పచ్చని పొలాలు, వ్యవసాయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా ఫామ్‌హౌస్‌ల నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడంతో పాటు అక్రమ నిర్మాణదారులకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉందని గ్రామస్తులు హెచ్చరించారు. సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# మాదాయిపల్లి గేటు వద్ద బస్టాండ్ ఏర్పాటు చేయండి

**బిజెపి నాయకులు తిరుమణి రాఘవేందర్ గౌడ్**



**తలకొండపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని మాదాయిపల్లి గేటు వద్ద ఉన్న పాత బస్టాండ్ శిథిలావస్థలో ఉండడంతో అధికారులు ఇటీవల దానిని కూల్చివేశారు.నూతన బస్టాండ్ నిర్మిస్తామని హామీ ఇచ్చిన నెలలు గడుస్తున్న నేటికీ పనులు ప్రారంభం కాలేదని బిజెపి నేత తిరుమణి రాఘవేందర్ గౌడ్ గురువారం విచారం వ్యక్తం చేశారు.బస్టాండ్ సౌకర్యం లేక మాదాయిపల్లి,చౌదర్‌పల్లి గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు.ఎండకు,వానకు రోడ్డుపైనే నిలబడి బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోందని ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు ఆయన ఆవేద వ్యక్తం చేశారు.ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన బస్టాండ్ నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రయాణికుల ఇబ్బందులను అధికారులు గుర్తించి త్వరితగతిన బస్టాండ్ నిర్మించాలని వారు కోరారు.

# కానిస్టేబుల్ సాయికుమార్ మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారీ**

**సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు13 (ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయంలో విధుల్లో ఉండగా కానిస్టేబుల్ జర్పుల సాయికుమార్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు.పోలీసుశాఖలో కింది స్థాయి సిబ్బందిపై అధిక పని ఒత్తిడి ఉంటోందని, దీనికి తోడు కొందరు అధికారుల వేధింపులు కూడా వెలుగులోకి వస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న సాయికుమార్ చిన్న వయసులోనే విధుల్లో ఉండగా ఏసీపీ కార్యాలయంలో ఉరివేసుకుని మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఘటనపై తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సాయికుమార్ కుటుంబ సభ్యుల అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థికసాయం అందించాలని, కుటుంబంలో ఒకరికి తగిన ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, నివాసం కోసం ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వెల్జాల్ లో భూ బాధితురాలి గోడు..అక్రమ పట్టాపై ఆగ్రహం

**వెల్జాల్లో 7వ రోజు దీక్ష చేస్తున్న ఆయిల్ బొజ్జమ్మ**

**సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న గ్రామస్తులు**



**తలకొండపల్లి,ఆగస్టు 13 ప్రజాజ్యోతి:** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ బొజ్జమ్మ భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నారంటూ ఆయిల్ బొజ్జమ్మతో కలిసి గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.గురువారంతో ఈ నిరసన కార్యక్రమం 7వ రోజుకు చేరింది.బొజ్జమ్మకు సంబంధించిన భూమిని అక్రమ మార్గంలో ఇతరుల పేరిట పట్టా చేయించుకున్నారని ఆరోపించారు.తమ భూమిని తిరిగి ఇప్పించాలని బాధితురాలు కన్నీరుమున్నీరయ్యారు.గ్రామస్తులు,యువకులు బొజ్జమ్మకు సంఘీభావం తెలిపారు.గ్రామ వార్డు సభ్యుడు అయిల్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ..అక్రమ పట్టాను రద్దు చేయాలని,బాధితులకు న్యాయం చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనలో వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుల్తాన్,టిఆర్ఎస్ రాష్ట్ర రక్షణ సేన తలకొండపల్లి మండల అధ్యక్షుడు వద్దే సాయి,అయిల్ రవి,బొమ్మ శంకరయ్య,లచ్చయ్య,అయిల్ వెంకటేష్ గౌడ్,చీపిరి వెంకటయ్య,యుగంధర్ గౌడ్,అభిలాష్ గౌడ్,నర్సింహా,మల్లేష్,అజయ్ గౌడ్,రమేష్,గణేష్,రాజేష్,సందీప్,శ్రీను,చేతన్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన సర్పంచ్



**తలకొండపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ప్రజలందరికీ నిరంతరం అందుబాటులో ఉంటానని గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ అన్నారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా తలకొండపల్లి 5వ వార్డులో ప్రారంభించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచుల సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.నాణ్యతతో కూడిన పనులు చేసి నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామని,ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ప్రజలకు సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి

మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు షూస్ పంపిణీ





**చేవెళ్ల, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు కష్టపడి చదివి విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి సూచించారు. చేవెళ్ల మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువులో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, బండారి శైలజా ఆగిరెడ్డి, ఫైండ్ల మధుసూదన్‌రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, కృష్ణానాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.30 లక్షలతో న్యూ బంజారా కాలనీలో సీసీ రోడ్డు

మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**అల్వాల్, ఆగస్టు 13 ప్రజా జ్యోతి** అల్వాల్ సర్కిల్ తుర్కపల్లి డివిజన్ పరిధిలోని న్యూ బంజారా కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు సుమారు 80 శాతం రోడ్డు పనులు పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయని మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి కాలనీవాసులకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు. కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ బంజారా కాలనీ ఆర్‌డబ్ల్యూఏ అధ్యక్షుడు షమీమ్ ఖాన్, కార్యదర్శి జె.ఎస్. యాదవ్, ఉపాధ్యక్షుడు సావనే, ఆర్‌డబ్ల్యూఏ సభ్యులతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, సర్వేష్ యాదవ్, వెంకటేష్, రామ్, నవీన్, చింటూ, సందీప్ రెడ్డి, దేవా తదితరులు పాల్గొన్నారు.

# అపరిష్కృత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

తహసిల్దార్ కు మెమొరాండం అందజేసిన టీచర్లు

**యాచారం, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** యుపిఎస్సి పిలుపు మేరకు ఉపాధ్యాయ సంఘాల పోరాటంలో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అయ్యప్పకు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. పిఆర్సి, పెండింగ్ తోపాటు 6 డీఏలను విడుదల చెయ్యాలని అన్నారు. సిపిఎస్ ను రద్దు చెయ్యాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మెమరాండంలో విన్నవించారు. జిల్లా కార్య దర్శి మల్లేశం, మండల అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి ధనరాజ్, ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వినర్, యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్ తదితరులు వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

# జాతీయ జెండాలతో అల్వాల్‌లో ఘనంగా తిరంగా యాత్ర

ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో దేశభక్తి నినాదాలు




**అల్వాల్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి** దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు గురువారం అల్వాల్ సర్కిల్ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని జాతీయ పతాకాన్ని చేతబట్టి ర్యాలీలో ముందుకు సాగారు. అల్వాల్ మీ సేవ కూడలి నుంచి ఐజీ సర్కిల్ వరకు సాగిన ఈ యాత్రలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబట్టి దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు, యువత, విద్యార్థులను ఏకం చేసి వారిలో జాతీయ భావాన్ని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యాత్రల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ నాయకులు పరాంకుశం మాధవ్, చింతల మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ వర్మ, అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, తూప్రాన్ లక్ష్మణ్, బాబీ అధికారి, భోగా విష్ణుమూర్తి, రాజిరెడ్డి, ఉదయ్ ప్రకాష్ మురళి, భాను ప్రకాష్, రామ్మోహన్ గౌడ్, మోయి సుజాత, కరుణ శ్రీ, పద్మిని, దేవి, ఉష తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ లైబ్రేరియన్స్ డే సందర్భంగా ఖైరతాబాద్ డిగ్రీ కాలేజీ లైబ్రేరియన్ డాక్టర్ విద్యా సాగర్ ను సన్మానించిన ఎంబి కృష్ణ యాదవ్



గ్రంథాలయ పితామహుడు ప్రొఫెసర్ యస్ ఆర్ రంగనాథన్ 134వ జన్మదిన సందర్భంగా హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎంబి కృష్ణ యాదవ్ ఖైరతాబాద్ డిగ్రీ కాలేజీ లైబ్రరీని సందర్శించి కాలేజ్ లైబ్రేరియన్ డాక్టర్ క్రొత్త విద్యా సాగర్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయం విద్యాలయానికి గుండెకాయ వంటిదని, మానవ మనుగడ, అభివృద్ధి, మానసిక అభివృద్ధి కేవలం నిరంతర పుస్తక పఠన, గ్రంథాలయంలో సమయాన్ని వెచ్చించడం ద్వారానే జరుగుతుందని వారు తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధిని విస్మరిస్తే విద్యార్థుల విద్యాప్రగతికి ఆటంకం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా టి జి వో అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు తిరుపతి, గోపి సురేందర్, భాను ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర విషాదం.. రాగం సుజాత యాదవ్ కన్నుమూత




**శేరిలింగంపల్లి,ఆగస్టు13 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు మాజీ చైర్‌పర్సన్, ప్రముఖ సామాజిక సేవకురాలు రాగం సుజాత యాదవ్ కన్నుమూశారు. యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 1974 అక్టోబర్ 10న జన్మించిన రాగం సుజాత యాదవ్ మరణం (13.08.2026) మహిళా లోకంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటు. ప్రజా సేవలో,మహిళల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.

**పార్థివదేహం సందర్శనకు:**

నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్‌స్టన్ స్వగృహంలో గురువారం సాయంత్రం 5 గంటల నుంచి సందర్శకుల దర్శనార్థం పార్థివదేహాన్ని ఉంచనున్నారు.

**అంత్యక్రియలు:**

రేపు ఉదయం 11 గంటలకు నల్లగండ్లలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించబడతాయి. రాగం సుజాత యాదవ్ కి అశ్రునివాళి. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాము

# అర్ధరాత్రి 2 గంటలకు కూడా స్పందించిన సర్పంచ్

రాంపూర్ లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయించిన వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్

**తలకొండపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో బుధవారం రాత్రి ఒక్కసారిగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇళ్లలో చిన్నపిల్లలు,వృద్ధులు ఉండటంతో చీకటిలో ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అర్ధరాత్రి 2 గంటల సమయంలోనే సంబంధిత విద్యుత్ లైన్‌మెన్‌కు ఫోన్ చేసి వెంటనే గ్రామానికి రప్పించారు. సర్పంచ్ స్వయంగా అధికారులతో కలిసి ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి మరమ్మతు పనులను పర్యవేక్షించారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో వచ్చిన సాంకేతిక సమస్యను లైన్‌మెన్ సహాయంతో సరిచేయించారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉంటానని సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ మత్స్యశాఖ సొసైటీ జనరల్ సెక్రెటరీ చిల్కం శేఖర్,లైన్ మెన్ శ్రీను,గ్రామ యువకులు భాస్కర్ గౌడ్,బాలరాజ్,తిక్కల రమేష్ , తదితరులు ఉన్నారు.

# జోగినపల్లి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మేనమామ జోగినపల్లి శ్రీనివాసరావు మృతి పట్ల మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీనివాసరావు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, శ్రీనివాసరావు మృతికి సంతాపం వ్యక్తం చేశారు. శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

# విద్యార్థులకు 'స్టీల్' బాటిళ్లు.. బ్యాగులు

ఇక్కరెడ్డిగూడలో చంద్రశేఖర్‌రెడ్డి సేవా కార్యక్రమం

విద్యార్థులకు బ్యాగులు, వాటర్ బాటిళ్లు.. అంగన్‌వాడీ చిన్నారులకు పలకలు



**చేవెళ్ల, ఆగస్టు 13(ప్రజా జ్యోతి):** విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే సంకల్పంతో చేవెళ్ల మండలం ఇక్కరెడ్డిగూడకు చెందిన గణపతి చంద్రశేఖర్‌రెడ్డి సేవాభావం చాటుకున్నారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు గురువారం ఉచితంగా బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు పలకలను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరమని తెలిపారు. ఒకసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్ బాటిళ్లకు బదులుగా రోజువారీ వినియోగానికి స్టీల్ వాటర్ బాటిళ్లను ఉపయోగించడం మంచిదన్నారు. విద్యార్థులు నిత్యం ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే బాటిళ్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని చంద్రశేఖర్‌రెడ్డిని అభినందించారు.

# విద్యార్థులకు షూల పంపిణీ

ఊరెళ్ల పాఠశాలలో బీఆర్ఎస్ కౌన్సిలర్ దూత మల్లేష్ చేతుల మీదుగా పంపిణీ



**చేవెళ్ల, ఆగస్టు 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల 1వ వార్డు (మొండివాగు) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు షూలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ దూత మల్లేష్ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు షూలను అందజేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి షూలు అందించడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కౌన్సిలర్ మల్లేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. గురు రాజశేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ బి. బాలమణి, ఉపాధ్యాయురాలు సి. సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**తలకొండపల్లి,ఆగస్టు 13 ప్రజాజ్యోతి:** తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన మద్దూరి శంకర్ బుధవారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయాన్ని తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం వారికి తక్షణ సహాయంగా తమ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి రూ.3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే దేవునిపడకల్ గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ తనవంతుగా రూ.3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్,రావిచెడ్ అంజయ్య గౌడ్, వార్డు సభ్యులు అంబటి లక్ష్మయ్య,స్వామి గౌడ్,కాడమోని రాము,జ్యోతి లక్ష్మయ్య,పెద్దలు మద్దూరి సత్యం,మద్దూరి యాదయ్య,అంబటి నర్సింహ,పద్మ యాదయ్య,మద్దూరి మహేష్,ఎడ్ల రాజు,రాజమోని కృష్ణ,పులిజాల మహేష్,పోలేమోని హరికృష్ణ తదితరులున్నారు.

# అర్హులైన 200 మందికి పింఛన్లు మంజూరు చేయాలి

**అల్వాల్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి**



అల్వాల్: ఇందిరానగర్, రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతాల్లో అర్హులైన సుమారు 200 మంది వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ అల్వాల్ డీసీ బోగేశ్వర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. అర్హులైన వారికి త్వరితగతిన పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, సయ్యద్ మోసిన్, జేడీ నర్సింగ్, బురాన్ తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానం కొత్త జీవితాన్ని ప్రసాదించే గొప్ప కార్యం: డాక్టర్ భూషణ్ రాజు

**ప్రపంచ అవయవ దాన దినోత్సవ సందర్భంగా వార్త- మీడియా కార్యశాలను నిర్వహించిన పీఐబీ హైదరాబాద్**




**శేరిలింగంపల్లి, ఆగస్టు13 (ప్రజాజ్యోతి):** ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా, హైదరాబాద్ కవాడిగూడలోని సిజీవో టవర్స్ వేదికగా అవయవ దానం అపోహలు - వాస్తవాలు అంశంపై వార్త పేరుతో మీడియా కార్యశాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో నిర్వహించింది.నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నెఫ్రాలజీ విభాగం ప్రొఫెసర్, అధిపతి... ఎస్వోటీటీవో (జీవన్‌దాన్) విభాగ అధిపతి డాక్టర్ భూషణ్ రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పీఐబీ, హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ (ఐఐఎస్) ప్రారంభోపన్యాసం చేశారు.ఆయన మాట్లాడుతూ...దేశంలో అవయవ మార్పిడికి ఉన్న డిమాండ్,దాతల ద్వారా అందుబాటులో ఉన్న అవయవాల మధ్య గణనీయ వ్యత్యాసం ఉంది.అవయవ దానాన్ని,మార్పిడి ప్రక్రియలను సమన్వయం చేయడంలోనూ,ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించడంలోనూ ఎన్వోటీటీవో, ఎస్వోటీటీవోలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వార్త' వంటి మీడియా కార్యశాలల ద్వారా... అవయవ దానంపై ఉన్న అపోహలను తొలగించడంతో పాటు,ఈ అపోహలకు-వాస్తవిక వైద్యపరమైన అంశాలకు మధ్య వ్యత్యాసాన్ని వివరించే సమాచారాత్మక సదస్సులను మేం నిర్వహిస్తున్నాం అన్నారు.నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నెఫ్రాలజీ ప్రొఫెసర్,విభాగాధిపతి డాక్టర్ భూషణ్ రాజు ప్రసంగిస్తూ... మరణించిన వ్యక్తి మరొక వ్యక్తికి జీవితాన్ని అందించగల ఒక ఉదాత్తమైన చర్యగా అవయవ దానాన్ని మనమంతా... ఈ ప్రపంచ అవయవ దాన దినోత్సవ సందర్భంగా గుర్తించాలి. అవయవ మార్పిడిలో వైద్య శాస్త్రం అద్భుతమైన పురోగతి సాధించినప్పటికీ, మానవ అవయవాలను పూర్తిగా తిరిగి సృష్టించడం ఇంకా సాధ్యం కాలేదు. అందుకే దాతలు, వారి కుటుంబాల ఉదారత ఎంతో అమూల్యమైనది అన్నారు.అవయవ మార్పిడిలో ఉండే సంక్లిష్టతలను వివరిస్తూ... మార్పిడి చేసిన అవయవాన్ని మానవ రోగనిరోధక వ్యవస్థ సహజంగానే ఒక అన్య పదార్థంగా గుర్తించి,దానిని తిరస్కరించడానికి ప్రయత్నిస్తుందని ఆయన పేర్కొన్నారు.వైద్య రంగంలో వచ్చిన పురోగతి వల్ల ఈ రోగనిరోధక ప్రతిస్పందనను నియంత్రించడం, అవయవ మార్పిడి ఫలితాలను మెరుగుపరచడం సాధ్యమైంది. ఈ తిరస్కరణను నివారించడం,గ్రహీతను ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడం మధ్య ఒక సున్నితమైన సమతుల్యతను కాపాడుకోవడం ఇప్పటికీ ఒక ముఖ్యమైన సవాలుగానే ఉంది' అని డాక్టర్ భూషణ్ రాజు తెలిపారు.అవయవ మార్పిడి విజయం అంతిమంగా అవయవాల లభ్యతపైనే ఆధారపడి ఉంటుంది.వైద్య శాస్త్రం అధునాతన మార్పిడి విధానాలు,ఔషధాలను అభివృద్ధి చేసినప్పటికీ... అవయవాలను కర్మాగారాల్లో తయారు చేయడం సాధ్యం కాలేదు. అందువల్ల,అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న రోగులకు కొత్త జీవితాన్ని పొందేందుకు అవయవ దానం అత్యంత కీలకం" అని ఆయన తెలిపారు. ఎన్వోటీటీవో, ఎస్వోటీటీవోలతో కలిసి మానవ అవయవాలు, కణజాలాల మార్పిడి చట్టం (టీహెచ్‌వోటీఏ)... దేశంలో అవయవ దానం, మార్పిడిల నియంత్రణ, బలోపేతం కోసం ఒక ముఖ్యమైన విధాన ప్రణాళికను అందిస్తోందని ఆయన స్పష్టం చేశారు. జాతీయ కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు, పారదర్శక అవయవ కేటాయింపు వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అవయవ దానాన్ని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలతో సహా దాని పాత్రనూ డాక్టర్ శ్రీ భూషణ్ రాజు ప్రముఖంగా ప్రస్తావించారు. అవయవ దానాన్ని ప్రోత్సహించడం, మార్పిడిని సులభతరం చేయడం, అంతిమంగా అవయవ వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు పునర్జన్మను అందించడం ఈ ప్రయత్నాల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# కూకట్ పల్లి లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**గల్లి నుంచి ఢిల్లీకి పంపించిన ఘనత కూకట్ పల్లి దే**

**కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూడాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచన**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు , స్థానిక ఎమ్మెల్యే, అధికారులు**




**కూకట్ పల్లి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గం పరిధి వసంత నగర్ డివిజన్ లో గురువారం ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికారులు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం నిరుపేదలకు గృహ సముదాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండున్నర సంవత్సరాల కాలంలో దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయనటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు, సన్నబియ్యము, ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు సిలిండర్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని అన్నారు. కోట్లాది విలువైన ప్రభుత్వ భూమిని పేదలకు ఇచ్చి సబ్సిడీ ద్వారా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించడానికి బృహత్తర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ చార్జెస్ లేకుండా ప్రభుత్వము అర్హులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కూకట్పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, కంటోన్మెంట్, ఉప్పల్, ఎల్బీనగర్ ప్రాంతాలు తనను రాజకీయంగా నిలబెట్టాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్య, వైద్యం, గృహం ఈ మూడు వసతులను ప్రతి వ్యక్తికి కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అప్పుల పాలు అయ్యిందని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ సోషల్ మీడియాలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కొంతమంది తమిళనాడు కర్ణాటకకు వెళ్లి రాష్ట్రంలో కరువు రావాలని అఘోర పూజలు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విధులకు మించి మానవత్వం.. శభాష్ పోలీస్

**బావిలోకి స్వయంగా దిగి మృతదేహాన్ని బయటకు మొయినాబాద్ తీసిన ఎస్ఐ వెంకన్న**

**ప్రాణాలతో ఉన్నవారికే కాదు.. మృతులకు సైతం గౌరవం ఇవ్వడమే అసలైన పోలీసింగ్**

**ప్రమాదాన్ని లెక్కచేయకుండా మానవత్వం చాటుకున్న పోలీస్ అధికారి**







**మొయినాబాద్ :ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** విధి నిర్వహణలో భాగంగా ప్రమాదాన్ని సైతం లెక్కచేయకుండా మానవత్వాన్ని చాటుకున్న మొయినాబాద్ ఎస్ఐ వెంకన్న పై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. మొయినాబాద్ మండలం కాశీంబౌలి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 112లో మహేందర్ రెడ్డి వ్యవసాయ పొలం వద్ద ఉన్న బావిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. సుమారు 35 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తిగా భావిస్తున్న మృతదేహాన్ని రైతులు గురువారం పోలీసులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న మొయినాబాద్ సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకన్న హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. బావి లోతు, పరిస్థితిని పరిశీలించిన ఆయన మృతదేహాన్ని బయటకు తీసేందుకు వెంటనే చర్యలు చేపట్టారు. ప్రజలు ప్రత్యక్షంగా సహకరించేందుకు వెనుకంజ వేసినప్పటికీ, ఇతరుల కోసం ఎదురుచూడకుండా స్వయంగా బావిలోకి దిగి మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ చర్యలో కాశీంబౌలి సర్పంచ్ రాజేందర్ రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ విజయ్ తదితరులు సహకరించారు. ప్రమాదకర పరిస్థితుల్లోనూ ఎస్ఐ వెంకన్న చూపిన ధైర్యం, బాధ్యతాయుత వైఖరి, మానవత్వం పలువురిని ఆకట్టుకుంది.

ప్రాణాలతో ఉన్నవారిని రక్షించడం మాత్రమే కాకుండా, ప్రాణాలు కోల్పోయిన వారికి సైతం గౌరవప్రదమైన అంతిమ సంరక్షణ కల్పించడం పోలీసుల బాధ్యతలో భాగమని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. గుర్తుతెలియని మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని, మృతుడి వివరాలను గుర్తించే దిశగా దర్యాప్తు చేపట్టారు.

# నార్సింగ్ గురుకులంలో నూతన పేరెంట్స్ కమిటీ

**విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి**



**చేవెళ్ల ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** నార్సింగ్ గురుకుల పాఠశాలలో గురువారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పేరెంట్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మెజారిటీ నిర్ణయం మేరకు కమిటీని ఎంపిక చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం, పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి కమిటీ సభ్యులు సమష్టిగా పనిచేయాలని నిర్ణయించారు. ఏడాది పాటు బాధ్యతలు నిర్వహించే నూతన కమిటీ.. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుని పాఠశాల అభివృద్ధికి కృషి చేయనుంది. నూతన కమిటీ అధ్యక్షుడిగా కమురం నర్సింహులు, ఉపాధ్యక్షులుగా జానకి, జ్ఞానేశ్వర్, దేవిక, ప్రధాన కార్యదర్శులుగా వేణు, రమేష్ నాయక్, కోశాధికారులుగా విజయ్‌కుమార్, జగన్ ఎన్నికయ్యారు. సభ్యులుగా డి. నరేంద్ర, సి. వెంకటేశ్వర్లు, జి. జంగయ్య, వి. బాలరాజ్, కె. శ్రీను, యం. రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై చిత్తశుద్ధితో స్పందిస్తూ బాధ్యతలు నిర్వర్తిస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో పాటు ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందాన్ని తల్లిదండ్రులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పెంటయ్య మృతి డ్రైవర్స్ యూనియన్ కు తీరని లోటు

**సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్**



**యాచారం, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** నల్లవెల్లిలో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు బూరెల పెంటయ్య అనారోగ్యంతో ఉంటూ మరణించారు. గురువారం పెంటయ్య దశదినకర్మ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులలో ఓదార్చి ధైర్యపరిచి కుటుంబానికి ఆదరణగా ఉండేలా ఆర్థిక సాయం అందజేశారు. చందు నాయక్ మాట్లాడుతూ.. పెంటయ్య గత 15 ఏళ్లుగా డ్రైవర్ యూనియన్ సభ్యులుగా ఉంటూ సమస్యలపై నిర్విరామంగా పోరాటం చేశారని చెప్పారు. ఐదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 3న ఆయన మృతి చెందడం బాధాకరం అన్నారు. కుటుంబానికి మరోవైపు డ్రైవర్ యూనియన్ సంఘానికి ఆయన లేని లోటు తీరనిది అన్నారు. డ్రైవర్లంతా ఆయన ఆశయాల సాధనకు కార్యోన్ముఖులు కావాలని చెప్పారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.10 లక్షల ఎల్ఓసీ మంజూరు



**బోయిన్ పల్లి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** న్యూబోయిన్‌పల్లి సంచార్‌పురి కాలనీకి చెందిన స్వరూప్ మురళీధరన్ జ్యోతి కుమార్తె కుమారి సహస్ర ఎస్.ఆర్. వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,10,000 విలువైన ఎల్ఓసీని జేఎంఆర్ అన్నా మంజూరు చేయించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించినందుకు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సలో ఆర్థిక భరోసా కల్పించేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

# శిథిల వ్యవస్థకు చెరిన కల్వర్టు..ఇబ్బంది పడుతున్న వాహనదారులు



**తలకొండపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రం నుంచి మిడ్జిల్ మండలానికి వెళ్లే ప్రధాన రహదారి చంద్రధన గ్రామ సమీపంలోని కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరింది.వర్షాకాలంలో కల్వర్టుపై నీరు నిలిచి వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి సమయంలో ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధిక వర్షాలు పడినప్పుడు ఈ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి.గతంలో అనేకసార్లు రాకపోకల కూడా అంతరాయం జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు.'ప్రభుత్వాలు మారినా ఈ కల్వర్టు నిర్మాణ పనులు మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది.గతంలో అధికారులకు పలుమార్లు వినతులు ఇచ్చినా ఫలితం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి శాశ్వత కల్వర్టు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని స్థానిక ప్రజలు,వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం

**క్యూర్ పరిధిలో ఏడాదిలో లక్ష ఇల్లు నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం**

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శ్రీకారం,క్యూర్ పరిధిలో ఏడాది లో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం,ఏడాదిలో గృహప్రవేశాలు జరిగేలా ప్రణాళిక,అర్హులైన పేదలకు పారదర్శకంగా లక్కీడిప్ ద్వారా కేటాయింపు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ నిర్మాణానికి గాను కె.పి.హెచ్.బి 7,9, ఫేజ్,గోకుల్ ప్లాట్స్ మధ్యలో ఉన్న 5.87 ఎకరాల స్థలంలో పేదలకోసం రూ.43 కోట్ల రూపాయల ఖర్చుతో 4 ఇందిరమ్మ టవర్ల భూమిపూజ చేసి, పైలాన్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, చైర్మన్ లు బండి రమేశ్,రఘునాథ్ యాదవ్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... పేదల సొంతింటి కల సాకారానికి శిలాఫలకం పడబోతోంది. కె.పి.హెచ్.బి 7,9, ఫేజ్,గోకుల్ ప్లాట్స్ మధ్యలో ఉన్న 5.87 ఎకరాల స్థలంలో పేదలకోసం 43 కోట్ల ఖర్చుతో 4 టవర్లను నిర్మించనున్నారు. అత్యంత ఖరీదైన ఈ ప్రాంతంలో నిర్మించబోయే ఈ టవర్ల కు మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా



భూమిపూజ చేసుకోవడం చాలా సంతోషకరమైన రోజు అని, పేద ప్రజల సొంతింటి కల నెరవేరిన వేల అని,ఒక ఏడాదిలో పూర్తి చేయాలని తలపెట్టిన ఈ ప్రాజెక్టు లో ఫేజ్ 1 కింద 480,ఫేజ్ 2 కింద 680 ఇళ్ళు నిర్మించనున్నారు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.గోకుల్ ప్లాట్స్, ప్రజయ్ మెగా పోలీస్ అపార్ట్మెంట్స్ ,మహేంద్ర అశ్విత అపార్ట్మెంట్స్ సైప్రస్ ఫామ్ విల్లాస్ ఇండ్ల రిజిస్ట్రేషన్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే గాంధీ తీసుకువెళ్లడం జరిగినది.దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగినది.క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం హైదరాబాద్ గృహ నిర్మాణ రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.హైదరాబాద్ మహానగరంలో ఎన్నో ఏళ్ళుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద,మధ్యతరగతి కుటుంబాల కలను సాకారం చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేస్తోంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న ఐదు ఎకరాల ప్రాంతంలో నాలుగు టవర్స్ నిర్మించడం జరుగుతుంది.ఒక్కో టవర్‌లో 120 చొప్పున ఫ్లాట్స్



ఉంటాయి.ఒక్కో ఫ్లోర్‌లో 12 ఫ్లాట్స్ ఉండేలా 480 ఫ్లాట్స్ నిర్మాణం జరుగుతుంది.దీనికోసం 43.20 కోట్ల రూపాయిలు ఖర్చవుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు అందించే ఇళ్లు సౌకర్యవంతంగా, ఆధునిక ప్రమాణాలతో నిర్మించనున్నాం. ప్రతిపాదిత ఇంటిలో ఒక బెడ్‌రూమ్, హాల్, కిచెన్‌తో కలిపి సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణం ఉంటుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న ఈ ఇళ్లలో లబ్ధిదారుడి పేరుతో అన్‌డివైడెడ్ షేర్ కింద సుమారు 20 నుంచి 25 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది.హైదరాబాద్ నగరం నడిబొడ్డున పేదవాడి ఇంటికి పునాది వేయడం అంటే కేవలం ఒక భవనం నిర్మించడం కాదు.. ఒక కుటుంబానికి భద్రత,ఒక తరానికి భరోసా,పేదవాడికి గౌరవంతో కూడిన జీవితం అందించడమే.హైదరాబాద్‌లో భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో నగరంలోనే సొంత ఇల్లు కావాలనే పేదల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు.

# మేడ్చల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి!**

**అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు శూన్యం**

**మేడ్చల్, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎగిరెగిరి చూపించినట్లుగా ఉంది మేడ్చల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపట్టే వారి వ్యవహారం. అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమ నిర్మాణం చేపట్టే వ్యక్తులు జోరు పెంచుతున్నారు. మేడ్చల్ సర్కిల్ పరిధిలోని మేడ్చల్, గుండ్లపోచంపల్లి డివిజన్ లలో ప్రభుత్వం నుండి ఒకరకపు అనుమతులు పొంది మరోలా నిర్మాణాలు చేపడుతూ, ఇంకోవైపు ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు క్షేత్రస్థాయిలో జోరుగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై కోరాడ కల్పించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతోనే ఆయా అక్రమ నిర్మాణా దారులు జోరు కొనసాగుతున్నట్లుగా వినికిడి ఉంది. టౌన్ ప్లానింగ్ అధికారులు సదరు అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల ఆంతర్యం ఏంటని, ముడుపులు ముడుతునందునే చర్యలకు అధికారులు ముందడుగు వేయట్లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుండ్లపోచంపల్లి డివిజన్లో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంతవరకు స్పందించకపోవడం, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు తీవ్ర విమర్శలకు తావిస్తోంది."ఉన్నవారికొకలా.. లేనివారికొకలా" టౌన్ ప్లానింగ్ వ్యవస్థ పనిచేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. చిరు వ్యాపారులు రోడ్డు పక్కన చిన్నపాటి షెడ్డు వేసుకుంటే నిర్దాక్షిణ్యంగా కూల్చివేసే అధికారులకు బడా బాబుల అక్రమ నిర్మాణాలు కనబడడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అనుమతులు



ఒకలా తీసుకొని నిర్మాణాలు మరోలా చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు.రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ షెటర్లు నిర్మిస్తున్న పట్టించుకోవడం లేదు.ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి,నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణల పై సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి!**

ప్రభుత్వం నుంచి ఒక రకమైన అనుమతులు పొందుతూ, క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ముఖ్యంగా నివాస భవనాల నిర్మాణానికి అనుమతులు తీసుకుని వాటిని వాణిజ్య అవసరాలకు అనుగుణంగా మార్చడం, అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టడం వంటి వ్యవహారాలు కొనసాగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో మున్సిపాలిటీకి రావాల్సిన నిర్మాణ అనుమతుల రుసుములు, ఇతర ఆదాయాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని అంటున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడానికి కారణాలేంటనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు



తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు శూన్యం**

నివాస నిర్మాణాలకు అనుమతులు పొందిన స్థలాల్లో వాణిజ్య అవసరాలకు అనుగుణంగా షెడ్లు, షట్టర్లు ఏర్పాటు చేస్తున్నా చర్యలు లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. మరోవైపు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న ఘటనలు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. చిన్నపాటి వ్యాపారులు రోడ్డు పక్కన తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసుకుంటే వెంటనే తొలగించే అధికారులు, పెద్ద నిర్మాణాల విషయంలో మాత్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

“ఉన్నవారికొకలా.. లేనివారికొకలా” అన్న రీతిలో టౌన్ ప్లానింగ్ వ్యవస్థ పనిచేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుండ్లపోచంపల్లి డివిజన్‌లో పలు అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అక్రమ నిర్మాణాలను చూసీచూడనట్లుగా వ్యవహరించడం వెనుక కారణాలేంటో వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహించి, అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు, అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మున్సిపల్ ఆదాయానికి జరుగుతున్న నష్టాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నిర్లక్ష్యం చేయొద్దు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత మీదే

అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

తాండూరు మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బీఎమ్ఆర్

తాండూరు ఆగస్టు 13 ప్రజా జ్యోతి :- గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని గ్రామ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు. గురువారం రోజు తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని గ్రామాల అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై సర్పంచ్లతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా చూడాలన్నారు.రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య నిర్వాహణపై సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుతం గ్రామాల్లో వర్షాకాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు, సర్పంచ్ లను ఆదేశించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.సంగెం కలాన్ సర్పంచ్ మీనాక్షి, కోట బస్పల్లి సర్పంచ్ స్వరూప రెడ్డి, రాంపూర్ తాండ సర్పంచ్ వెంకట్ రెడ్డి, సంకిరెడ్డి పల్లి సర్పంచ్ చరణ్ సింగ్, జిన్ గూర్తి సర్పంచ్ శరణ్, వీరారెడ్డి పల్లి సర్పంచ్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి ,చిట్టిఘనపూర్ సర్పంచ్ పటేల్ విజయ్ కుమార్, చంద్రవంచ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి లు గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యతో పాటు పాఠశాల సమస్యలపై ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జెడ్పీ సీఈవో సుధీర్ కుమార్,తాండూరు స్పెషల్ ఆఫీసర్ సత్తర్, ఎంపీడీవో విశ్వప్రసాద్, డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్ , ఏఎంసి చైర్మన్ వడ్డే శ్రీనివాస్, అన్ని గ్రామాల సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





# రాయికల్ పాఠశాలలో సీఐఎస్ఎఫ్ మాక్ డ్రిల్

**షాద్ నగర్, ఆగస్టు 13(ప్రజాజ్యోతి):** ఫరూక్ నగర్ మండల పరిధిలోని రాయికల్ గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో గ్యాస్ సిలిండర్,అగ్ని ప్రమాదాల సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి ప్రాణాలను కాపాడుకునే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రాయికల్ ప్రాథమిక పాఠశాలలో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు.



ఫరూక్‌నగర్ మండలంలోని రాయికల్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్యాస్ సిలిండర్, అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీఐఎస్ఎఫ్ అధికారులు విద్యార్థులకు వివరించారు.సీఐఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుదీష్ కుమార్ ఎస్‌కే ఆధ్వర్యంలో సిబ్బంది ప్రమాద సమయాల్లో పాటించాల్సిన భద్రతా చర్యలను ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. ప్రమాదం జరిగినప్పుడు భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా వ్యవహరించడం, సురక్షిత ప్రాంతాలకు చేరుకోవడం, అవసరమైన సమయంలో ఇతరులకు సహాయం చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, గ్రామ సర్పంచ్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో విరబూసిన అరుదైన బ్రహ్మ కమలం

**తలకొండపల్లి,ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పునమోని జుట్టు తిరుపతి ముదిరాజ్ ఇంట్లో అరుదైన బ్రహ్మ కమలం పువ్వు విరబూసింది.బ్రహ్మ కమలం అనేది చాలా అరుదైన పుష్పం ఏడాదికి ఒకసారి మాత్రమే,అది కూడా రాత్రి సమయంలో పూసి తెల్లవారేలోపు వాడిపోతుందని విశ్లేషకులు చెబుతారు.అటువంటి బ్రహ్మ కమలం విరబూసిన దృశ్యాన్ని చూసి కుటుంబ సభ్యులు స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.హిందూ సంప్రదాయంలో ఈ పువ్వుకు ఎంతో విశిష్టత ఉందని విశ్లేషకులు చెబుతూ ఉంటారు.ఇంట్లో ఈ మొక్క ఉంటే శుభం జరుగుతుందని భక్తుల నమ్మకం ఉంటుంది.ఈ పుష్పం నుండి అద్భుతమైన సువాసన వస్తుంది.సాధారణంగా ఒకటి పూసినా చూడటానికి జనం వస్తు విరబూసిన బ్రహ్మ కమలాన్ని చూస్తూ ఆనందం వ్యక్తం చేస్తుంటారు.బ్రహ్మ కమలాన్ని చూడటం అదృష్టంగా భావిస్తారు.



# బొట్యనాయక్ తాండ ప్రాథమిక పాఠశాలలో డ్రెస్సుల పంపిణీ



**కుల్కచర్ల మండలం ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండలం భోట్య నాయక్ తాండ లో ఈరోజు విద్యార్థులకు డ్రెస్సులు షూలు టైబెల్టులు స్కూల్ చైర్మన్ శ్రీలత చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలని ప్రభుత్వ పాఠశా లో చేర్పించాలని ప్రభుత్వం పిల్లలకు అన్ని వసతులు కల్పిస్తున్నాయని పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలంటే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ ఉప సర్పంచ్ ప్రకాష్ వార్డ్ మెంబర్ శివ పాఠశాల హెచ్ఎం విజయ్ కుమార్ అంగన్వాడీ టీచర్ సోనా మరియు ఉపాధ్యాయ సిబ్బంది యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# విద్యార్థులకు దుస్తులు పంపిణీ

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

సర్పంచ్ యువ నాయకుడు పోలీస్ నవీన్ రెడ్డి



**బషీరాబాద్, ఆగస్టు 13, ప్రజాజ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచెడ్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు దుస్తులు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యువ నాయకుడు పోలీస్ నవీన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ అనిల్ కుమార్ విద్యార్థులకు దుస్తులు షూస్ అందజేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, బ్రేక్ ఫాస్ట్, అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని సర్పంచ్ నవీన్ రెడ్డి తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి, చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి:

## కలెక్టర్ దీపక్ తివారి

**కొడంగల్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి న్యూస్:** ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారము కోడంగల్ నియోజకవర్గం లో నిర్మిస్తున్న శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వరా స్వామి దేవస్థానం పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు.దేవాలయం నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవాలయ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనులు, చేపట్టాల్సిన తదుపరి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలని



సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలని, అవసరమైన సామగ్రి, సిబ్బంది తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని దేవాలయ నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పనుల పురోగతిపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గారితో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యు వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ వస్వరాజ్, గుట్టుర్,కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల బోర్డ్ కే పరిమితమా

**ఇప్పటివరకు తట్టెడు మన్ను తీయని నూతన వ్యవసాయ కళాశాల భవన నిర్మాణం కోసం**

**వ్యవసాయ కళాశాలతో పాటు యూనివర్సిటీని నెలకొల్పాలి**

**తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రాన్ పల్లి శ్రీనివాస్**




**కోడంగల్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి న్యూస్:** భూమి తీసుకుని మూడు సంవత్సరాలు గడుస్తున్నా, తట్టెడు మన్ను తీయని నూతన అగ్రికల్చర్(వ్యవసాయ) కళాశాల భవన నిర్మాణం వ్యవసాయ కళాశాల బోర్డుకే పరిమితమా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రంపల్లి శ్రీనివాస్ వాపోతూ కొడంగల్ మండలం,అప్పయ్య పల్లి గ్రామంలో రైతులకు మాయమాటలు చెప్పి అభివృద్ధి పేరుతో మెడికల్ కళాశాల నిర్మిస్తామని బలవంతంగా భూమి గుంజుకొని పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇవ్వకుండా తర్వాత దానిని వేరే ప్రాంతానికి తరలించి ఇక్కడ అగ్రికల్చర్ (వ్యవసాయ) కళాశాలలు నిర్మిస్తామని చెప్పి కేవలం వ్యవసాయ కళాశాల బోర్డును మాత్రమే తగిలించి ఎటువంటి పనులు మొదలు పెట్టకుండా,రైతులకు ఇవ్వవలసిన ప్లాట్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఇవ్వకుండా రైతుల పైన పెట్టిన కేసులను ఎత్తివేయకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ఇది సరైన పద్ధతి కాదని ప్రశ్నించారు .ఈ సందర్భంగా 19 సర్వేనెంబర్ రైతు బాధితులతో కలిసి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి వెంటనే వ్యవసాయ కళాశాల భవనాన్ని యుద్ధ ప్రాతిపలకన పూర్తి చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్టుగానే వ్యవసాయ కళాశాలతో పాటు వ్యవసాయ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# కత్తితో యువకుడిపై దాడి.. విచారణ చేపట్టిన డీఎస్పీ

**ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**కర్ణాటక బార్డర్‌లో గట్టి నిఘా ఏర్పాటు చేయాలి**

**యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దు**

**సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి**

**దుకాణ యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ తప్పక ధరించాలి**

**ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం:**

**తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య**

**బషీరాబాద్, ఆగస్టు 13, ప్రజాజ్యోతి:** బషీరాబాద్ మండల కేంద్రంలో మైనర్ బాలుడు కత్తితో ఓ యువకుడిపై దాడి చేసిన ఘటనపై తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య గురువారం బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణ చేపట్టారు. ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ నర్సింగ్ యాదయ్య విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల ప్రకారం నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని దుకాణ యజమానిదారులు ఉమ్మడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని రోడ్డు మార్గం సైడ్ కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని తెలిపారు.

కర్ణాటక బార్డర్ ప్రాంతంలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందికి ఆదేశించారు. యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌ల విషయంలో




జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజలు 'నేను సైతం' అంటూ నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని డీఎస్పీ నర్సింగ్ యాదయ్య కోరారు.

# అత్యుత్తమ దానం - అవయవ దానం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మురళి మోహన్

**మహబూబాబాద్ :** జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో 'ప్రపంచ అవయవ దాన దినోత్సవం' సందర్భంగా గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి శ్రీమతి షాలిని షాకెల్లి అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు సంస్థ చైర్మన్ కె. మురళి మోహన్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ? న్యాయ మూర్తి మాట్లాడుతూ.. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడు పడవోయ్' అన్న గురజాడ మాటలకు నిలువెత్తు నిదర్శనం అవయవ దానమని, ఒకరి చిన్న త్యాగం మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు."బ్రెయిన్ డెడ్ (మస్తిష్క మరణం) పొందిన వ్యక్తుల కుటుంబ సభ్యులు ధైర్యంతో ముందుకు వచ్చి అవయవ దానానికి అంగీకరిస్తే, ఎంతోమంది నిరాశలో ఉన్న బాధితులకు నూతన జీవితాన్ని అందించవచ్చని తెలిపారు.? అవయవ దానం పట్ల సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, అపోహలను తొలగించి, ప్రతి ఒక్కరూ దీనిపై విస్తృత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.? 'మానవ అవయవాల మార్పిడి చట్టం' మరియు అవయవ దాన నమోదు ప్రక్రియపై న్యాయపరమైన అంశాలను వివరించారు. అననంతరం అవయవ దానం ద్వారా కాలేయ మార్పిడి జరిగినటువంటి గ్రహీత పరకాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అవయవాల కోసం ఎదురు చూసే వారికి జీవన్ దాన్ సంస్థ వరం లాంటిదాన్నారు. హైదరాబాద్ లోని నిమ్స్ కేంద్రంగా ఇది పనిచేస్తుండగా అవయవం అవసరమైన వారు జీవన్ దాన్ పోర్టల్ లో




నమోదు చేసుకోవాలని తెలియచేశారు. అనంతరం న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ..పుట్టుక నీది చావు నీది, బ్రతుకంతా సమాజానిది' అన్న కాళోజీ మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలని బ్రతికి ఉన్నంత కాలం సమాజానికి సేవ చేయడమే కాక, మరణానంతరం కూడా తన అవయవాల ద్వారా మరొకరి శరీరంలో జీవాన్ని నిలపడం కంటే పెద్ద సమాజ సేవ మరొకటి ఉండదన్నారు.ఈ సందర్భంగా అవయవ దానం, నేత్ర దానం మరియు శరీర దానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సమ్మతి పత్రాలను పూరించి అందించిన ఉదార స్వభావులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. వారి సామాజిక బాధ్యతను, దేశభక్తిని కొనియాడుతూ వారికి 'జాతీయ జెండా'ను ప్రశంసా పూర్వకంగా అందజేసి సత్కరించారు.?ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శ్రీమతి స్వాతి మురారి , అర్వపల్లి కృష్ణతేజ్, కోర్ట్ సిబ్బంది, సమన్వయ అధికారి,కోర్టు విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్స్, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు

## బిడ్ వేసి చేతులెత్తేసిన బిల్డర్.. రూ.5 కోట్లు లాస్

**హైదరాబాద్ :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో సంచలనం సృష్టిస్తూ కోకాపేట ప్లాట్ నంబర్ 17లో 4.59 ఎకరాల భూమికి ఎకరాకు రూ. 136.50 కోట్ల చొప్పున బిడ్ వేసిన వజ్రా కన్‌స్ట్రక్షన్స్ చెల్లింపులు చేయలేకపోయింది. దీంతో వేలం నిబంధనల ప్రకారం హెచ్ఎమ్‌డీఏ సదరు సంస్థ చెల్లించిన రూ. 5 కోట్ల ఈఎమ్‌డీ డిపాజిట్‌ను జప్తు చేసింది. ప్రీ-లాంచ్ విక్రయాల ద్వారా నిధులు సమీకరించాలనే వ్యూహం ఫలించకపోవటంతో భూమితో పాటు డిపాజిట్‌నూ సదరు సంస్థ కోల్పోయింది. కాగా, ఈ భూమిని మళ్లీ వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన కోకాపేట నియోపొలిస్ భూముల వేలంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. వేలంలో రికార్డు స్థాయిలో భారీ బిడ్ వేసి ప్లాట్‌ను దక్కించుకున్న వజ్రా కన్‌స్ట్రక్షన్స్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ నిర్ణీత గడువులోగా నిధులు చెల్లించలేక చేతులెత్తేసింది. దీంతో వేలం నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ.. హెచ్ఎండీఏ సదరు నిర్మాణ సంస్థ భద్రతా డిపాజిట్‌గా చెల్లించిన రూ. 5 కోట్ల అర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఓఆ)ని జప్తు చేసింది.కోకాపేట ప్లాట్ నంబర్ 17లోని 4.59 ఎకరాల భూమికి వజ్రా కన్‌స్ట్రక్షన్స్ ఎకరాకు ఏకంగా రూ. 136.50 కోట్ల చొప్పున బిడ్ దాఖలు చేసి భూములు దక్కించుకుంది. ఈ లెక్కన ఆ భూమి మొత్తం విలువ రూ. 626 కోట్లకు పైగానే ఉంటుంది. అయితే, భూమి కొనుగోలుకు అవసరమైన పూర్తి ఆర్థిక ఇన్వెస్ట్‌మెంట్ సొంతంగా లేనప్పటికీ.. ప్రాజెక్టు ప్రకటించి ప్రీ-లాంచ్, ఓపెన్ టు పబ్లిక్ విక్రయాల ద్వారా కొనుగోలుదారుల నుంచి ముందస్తుగా నిధులు సమీకరించి ప్రభుత్వానికి చెల్లించవచ్చని ఆ సంస్థ భావించింది. అయితే మార్కెట్‌లో ఆశించిన స్థాయిలో ప్రీ-లాంచ్ విక్రయాలు జరగకపోవడంతో ఆ వ్యూహం ఫలించలేదు.నిర్ణీత గడువు ముగిసినా డబ్బులు చెల్లించకపోవటంతో రూ. 5 కోట్ల డిపాజిట్‌ను హెచ్ఎండీఐ జప్తు చేసింది. ఫలితంగా వజ్రా కన్‌స్ట్రక్షన్స్ రూ. 600 కోట్లకు పైగా విలువైన కోకాపేట స్థలంతో పాటు రూ. 5 కోట్ల నగదును కోల్పోయి రెండు రకాలుగా నష్టాన్ని మూటగట్టుకుంది. భవిష్యత్ ప్రాజెక్టు విక్రయాలను నమ్ముకొని ఆర్థిక సామర్థ్యానికి మించి బిడ్లు వేయడం ఎంత ప్రమాదకరమో ఈ ఘటన స్పష్టం చేస్తోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. చెల్లింపులు జరగని నేపథ్యంలో ప్లాట్ నంబర్ 17 కింద ఉన్న 4.59 ఎకరాల స్థలానికి త్వరలోనే మళ్లీ పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించాలని హెచ్ఎండీఏ నిర్ణయించింది. గత వేలంలో ఎకరాకు 136.50 కోట్ల కోట్లకు పైగా పలుకగా.. కొత్త వేలంలో ఈ స్థలానికి ఎలాంటి ధర నమోదవుతుందనేది ఇప్పుడు నగర రియల్టీ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.కోకాపేట్‌లోని నియోపోలిస్, గోల్డెన్ మైల్ లేఅవుట్లతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములను వేలం వేయడానికి హెచ్ఎండీఏ సిద్ధమైంది. నిధుల సమీకరణే లక్ష్యంగా వేలానికి రెడీ అయ్యారు. నియోపోలిస్‌లో ఎకరానికి కనీస ధర రూ. 120 కోట్లుగా నిర్ణయించగా.. గోల్డెన్ మైల్‌లో రూ. 70 కోట్లుగా ఫిక్స్ చేసారు. ఈ వేలం ప్రక్రియ ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 9 వరకు జరగనుంది. మోకిలా, బాచుపల్లి, సూరారం వంటి నివాస ప్రాంతాల్లోని ఖాళీ ప్లాట్లను సైతం ఈ-వేలంలో ఉంచారు.

## డీలిమిటేషన్ కు తమిళనాడు క్లియర్

**చెన్నై :** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై తమిళనాడు శాసనసభ అత్యంత ప్రాధాన్యత కలిగిన తీర్మానాన్ని ఆమోదించింది. జనాభా ప్రాతిపదికన మాత్రమే స్థానాల సంఖ్యను పెంచితే దక్షిణ భారత రాష్ట్రాల ప్రాతినిధ్యం తీవ్రంగా దెబ్బతింటుందనే ఆందోళనలు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం మూడు స్పష్టమైన డిమాండ్లను సభ ముందుకు తెచ్చి ఏకగ్రీవంగా ఆమోదింపజేసింది.తీర్మానంలో పొందుపరిచిన ప్రధాన ప్రతిపాదనల ప్రకారం? ప్రస్తుతం అమల్లో ఉన్న 1971 జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాల కేటాయింపు నిష్పత్తిని యథాతథంగా కొనసాగించాలి. ఒకవేళ అనివార్య కారణాల వల్ల స్థానాల సంఖ్యను పెంచాల్సి వస్తే, ఆ పెంపును కూడా 1971 నాటి జనాభా నిష్పత్తి ప్రకారమే చేపట్టాలి. జనాభా నియంత్రణ , సామాజిక-ఆర్థిక అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు తమిళనాడుతో పాటు ఇతర దక్షిణ భారత రాష్ట్రాలను శిక్షించేలా పార్లమెంటరీ స్థానాల సంఖ్యను తగ్గించకూడదనేది మరో కీలక డిమాండ్.అంటే, మూడింటిలో ఏ డిమాండ్ చూసినా.. పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రస్తుత ప్రాతినిధ్య శాతాన్ని భవిష్యత్తు పునర్విభజనలోనూ ఖచ్చితంగా కాపాడాలనేదే తమిళనాడు ప్రభుత్వ స్పష్టమైన వైఖరి. ప్రస్తుతం ఉన్న స్థానాల నిష్పత్తిని యథాతథంగా కొనసాగించడం లేదా లోక్‌సభ స్థానాలు పెరిగినా.. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆయా రాష్ట్రాలకు ఎంత శాతంలో ప్రాతినిధ్యం ఉందో అదే శాతాన్ని కొనసాగించేలా పెంపు నిర్ణయించాలని స్పష్టం చేస్తోంది.కేంద్ర ప్రభుత్వం కూడా భవిష్యత్తులో స్థానాల పెంపు ఏ విధంగా ఉన్నప్పటికీ దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గకుండా సమతుల్యత పాటిస్తామని చెబుతోంది. అందుకే ఈ తీర్మానం ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే డెలిమిటేషన్ ప్రక్రియలో జనాభా నియంత్రణ సాధించిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగబద్ధమైన హామీలు, రక్షణలు కల్పించాలని తమిళనాడు అసెంబ్లీ ద్వారా కేంద్రానికి గట్టి సందేశం పంపారు

## కేరళ రాష్ట్రం పేరును "కేరళం"గా మార్చడానికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుంది

**భాష, సంస్కృతి, చారిత్రక గుర్తింపును ప్రతిబింబించేలా రాష్ట్రం పేరు మార్పు:**

**ఎంపీ వద్దిరాజు**




కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చే బిల్లుకు బీఆర్ఎస్ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు.కేరళ రాష్ట్రం పేరు మార్పు బిల్లు?2026పై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు.మలయాళం మాట్లాడే ప్రజల భాషా, సాంస్కృతిక, చారిత్రక గుర్తింపును ప్రతిబింబించేలా 'కేరళం' అనే పేరును అధికారికంగా గుర్తించాలనే ప్రతిపాదన అభినందనీయమని రవిచంద్ర అన్నారు. కేరళ శాసనసభ ఆమోదించిన తీర్మానం నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 3కు అనుగుణంగా మొదటి షెడ్యూల్‌లో మార్పు చేసేందుకు ఈ బిల్లు తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్రాల పేర్లు కేవలం భౌగోళిక గుర్తింపులు మాత్రమే కాదని,అవి ఆయా ప్రాంతాల వారసత్వం, భాష, సంస్కృతి, ప్రజల సామూహిక గుర్తింపును ప్రతిబింబిస్తాయన్నారు. రాష్ట్రాల ఆకాంక్షలను గౌరవించడం అంటే భారత సమాఖ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడమేనని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.కేరళతో తనకున్న అనుబంధాన్ని కూడా రవిచంద్ర సభలో ప్రస్తావించారు. శబరిమల అయ్యప్ప స్వామి ఆలయాన్ని తెలంగాణతో పాటు తమిళనాడు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు సందర్శిస్తారని తెలిపారు. భక్తులు 41 రోజుల పాటు దీక్ష తీసుకుని శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేరళలోని శ్రీఅనంత పద్మనాభ స్వామి గురువాయూర్ ఆలయాలు వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు అలప్పుజ, మున్నార్ వంటి పర్యాటక ప్రాంతాలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని ఎంపీ వద్దిరాజు వివరించారు. కేరళ ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, పర్యాటకం, సంస్కృతి వంటి రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు.తెలంగాణలో కూడా కేరళకు చెందిన అనేక మంది ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా కేరళకు చెందిన నర్సులు వైద్యారోగ్య రంగంలో విశ్వసనీయమైన సేవలందిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేరళ సంప్రదాయ సంగీతం, కళలు, వాద్య పరికరాలకు కూడా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో కేరళ కళాకారులు, సంగీత సంప్రదాయాల ప్రభావం కనిపిస్తోందని పేర్కొన్నారు.భాష, సంస్కృతి, చరిత్రకు అనుగుణంగా రాష్ట్రాల పేర్లను గౌరవించడం దేశ సమైక్యతకు విఘాతం కాదని, భిన్నత్వంలో ఏకత్వాన్ని మరింత బలపరుస్తుందని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు.కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చే బిల్లుకు బీఆర్ఎస్ తరపున మద్దతిస్తూ,ఈ చారిత్రక సందర్భంలో ఎంపీ వద్దిరాజు ఆ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.